Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699


అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 227 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 18 - 4 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## రాష్ట్రంలో గృహ వినియోగ ఎల్పీజీ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు, సరఫరా కొనసాగుతోంది

**- వాణిజ్య ఎల్పీజీ సరఫరా ప్రాధాన్యతల ఆధారంగా 70% నుంచి 80% కొనసాగుతోంది :జీఎమ్ & ఓఎమ్‌సీ స్టేట్ లెవెల్ కో-ఆర్డినేటర్ ఎన్.భాస్కర్ రెడ్డి**




**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గృహ వినియోగ ఎల్పీజీ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, భయాందోళనలతో చేస్తున్న భారీ బుకింగ్స్ వల్ల డెలివరీలో కొన్ని చోట్ల కాస్త ఆలస్యం అవుతుందని ఎన్.భాస్కర్ రెడ్డి, జీఎమ్ & ఓఎమ్‌సీ స్టేట్ లెవెల్ కోఆర్డినేటర్ వెల్లడించారు. ఈ రోజు విజయవాడ – పత్రికా సమాచార కార్యాలయంలో రాష్ట్ర స్థాయి మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరా, ఇంధన నిల్వలకు సంబంధించిన సమాచారాన్ని మీడియాకు తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రజల్లో పెరిగిపోయిన భయాందోళనలతో అంతకు ముందు కంటే బుకింగ్స్ సంఖ్య భారీగా పెరిగిపోయిందని, దీంతో వాణిజ్య సరఫరాలో కొంత మేరకు కోత విధించి గృహ అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం.. గృహ వినియోగ ఎల్పీజీ సరఫరా 100 శాతం కొనసాగుతుండగా.. వాణిజ్య ఎల్పీజీ సరఫరా మాత్రం గత వినియోగంలో 70% – 80% వరకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఆసుపత్రులు, విద్యా సంస్థలు, క్యాంటిన్లు, ప్రముఖ ఆలయాలకు మాత్రం పూర్తి స్థాయిలో, ఏటువంటి అంతరాయాలు లేకుండా వాణిజ్య ఎల్పీజీ సరఫరాను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటున రోజుకు 17,652 వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లు పంపిణీ అవున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు ఎప్పటిలానే నిర్వహిస్తున్నామని.. సరఫరా, పంపిణీలో ఎక్కడా కొరత లేదన్నారు. కనీసం మూడు రోజులకు సరపడా నిల్వలు నిరంతరం అందుబాటులో ఉన్నట్లుగా వెల్లడించారు. భయాందోళనలతో చేస్తున్న బుకింగ్స్ పెరగడం వల్ల కొన్ని చోట్ల డెలివరీలు ఆలస్యమవుతున్నాయి తప్పా.. గ్యాస్ కొరత లేదని వివరించారు. ఎక్కడైనా సరఫరాల్లో అంతరాలుంటే వాటిని ఎప్పటికప్పుడు గుర్తిస్తూ.. వినియోగదారులు ఇబ్బందులు పడకుండా సరఫరా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వలస కార్మికుల్ని దృష్టిలో ఉంచుకుని 5 కేజీల సిలిండర్ల పంపిణీలో అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మీడియాకు భాస్కర్ రెడ్డి వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకు 840 నుంచి 850 వరకు 5 కేజీల సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లుగా తెలియజేశారు. వలస కార్మికులెవరైనా.. సరైన పత్రాలు చూపించి ఈ సిలిండర్లను డీలర్ల వద్ద నుంచి పొందవచ్చని తెలిపారు. అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ మార్పుల వల్ల భవిష్యత్తులో సంభవించే ఇలాంటి ఇంధన, గ్యాస్ సంక్షోభాలను ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్పీజీకి ప్రత్యామ్నాయంగా పైప్డ్ న్యాచురల్ గ్యాస్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో మౌలిక వసతులున్న చోట్ల ప్రజలు, వాణిజ్య సంస్థలు పీఎన్జీ కనెక్షన్ల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం.. కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ.. రాష్ట్ర ప్రభుత్వాలు, ఓఎంసీ, ప్రైవేట్ సంస్థల సమన్వయంతో పని చేస్తోందని వివరించారు. పీఎన్జీ ధర ఎల్పీజీ కన్నా తక్కువని, మన దగ్గర కృష్ణా–గోదావరి బేసిన్‌లోనూ సహజ వాయువు క్షేత్రాలు అందుబాటులో ఉండడంతో మౌలిక సదుపాయాల కల్పనకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో 15 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలున్నాయని తెలిపిన అధికారులు..ఆయిల్ రీఫైనరీల దగ్గర సరిపడినంత ముడి చమురు నిల్వలున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చర్యలతో ఇంధన, గ్యాస్ సరఫరా నిరంతరాయంగా కొనసాగుతున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ఏ రిటైల్ అవుట్ లెట్ లోనూ ఇంధన కొరత ఉన్నట్లుగా కేసులు నమోదవ్వలేదని వెల్లడించారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, భయాందోళనలతో బుకింగ్స్ చేయవద్దని కోరారు. ఈ సమావేశంలో జీ.సురేష్ కుమార్, ఐఐఎస్, డైరెక్టర్, పిఐబి విజయవాడ; భాస్కర రావు, డివిజనల్ హెడ్ – ఎల్పీజీ సేల్స్ పాల్గొన్నారు.

## నిర్దేశిత సమయానికి లక్ష్యాలు పూర్తి కావాలి



**గుంటూరు, (రాజధాని వార్తలు):** నిర్దేశిత సమయానికి లక్ష్యాలు పూర్తి కావాల్సిందేనని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ స్పష్టం చేశారు. వివిధ శాఖల ప్రగతిపై జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోరంట్ల నీటి పథకం నెల రోజుల్లో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని, తద్వారా వేసవిలో నీటి ఎద్దడి లేకుండా దోహదపడుతుందని చెప్పారు. బి.ఆర్ స్టేడియం ప్రాంగణంలో ఇండోర్ స్టేడియం టెండర్స్ త్వరగా పూర్తి చేసి పనులు చేపట్టాలని సూచించారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేయుటకు రూ.13 కోట్లు అవసరమని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తెలియజేయగా దానిపై పూర్తి స్థాయి వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి.యం సూర్య ఘర్ పథకం పెద్ద ఎత్తున చేపట్టుటకు మండలాల వారిగా లక్ష్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయుష్ శాఖ క్రింద ఒక సంస్థను ఏర్పాటు చేయుటకు స్థలం పరిశీలన జరిగిందని చెప్పారు. కృష్ణా నగర్‌లో రైతు బజార్ త్వరగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించారు. బుర్రిపాలెం, ఓబులనాయుడు పాలెంలలో గృహ నిర్మాణం పూర్తి చేయుటకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, సాంకేతిక సహాయం అందించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంక్షేమ శాఖల క్రింద నడుస్తున్న వసతి గృహాలకు ప్రామాణికత నిర్ణయించి తదనుగుణంగా అవసరమగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వసతి గృహాల ప్రస్తుత రూపురేఖలకు సంబంధించిన ఫోటోలను సమర్పించాలని అన్నారు. మండలాల్లో సామాజిక భవనాలు సి.ఎస్.ఆర్ క్రింద చేపట్టుటకు స్థలాలు గుర్తించుటకు తహసిల్దార్‌లకు ఆదేశాలు జారీ చేయాలని డి.ఆర్.ఓకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, మరమ్మతులను తక్షణం చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దుగ్గిరాల మండలం మోరంపూడి బ్రిడ్జి పనులు నెలరోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. చేబ్రోలు మండలం వేజెండ్ల ఎస్.సి కాలనీలో సామాజిక భవనం నిర్మాణానికి అంచనాలు తక్షణం సమర్పించాలని అన్నారు. శాఖలు సమన్వయంతో పనిచేసి పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌హొకె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి. రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, గుంటూరు నగర పాలక సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ సుందరరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు వేటపాలెంలో ఐపీజీఏ ఆంధ్రప్రదేశ్ కార్యవర్గ సమావేశం

**బాపట్ల, (రాజధాని వార్తలు):** ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ (ఐపీజీఏ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ 2026 సంవత్సరానికి సంబంధించిన కార్యవర్గ సమావేశాన్ని శని, ఆదివారాల్లో బాపట్ల జిల్లా వేటపాలెం బీచ్‌లోని అమ్మ ఈకో రిసార్ట్స్‌లో నిర్వహించనుంది. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో ఫార్మసీ వృత్తికి సంబంధించిన ముఖ్య అంశాలపై చర్చించి, పలు కీలక తీర్మానాలు చేయనున్నారు. ఈ సమావేశానికి ఐపీజీఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అతుల్ కుమార్ నాసా ముఖ్య అతిథిగా హాజరవుతారని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అన్నపరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పి.శ్రీనివాస బాబు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నిర్వహణ కమిటీకి ఎం.కిశోర్ బాబు చైర్మన్‌గా, డాక్టర్ ధనమూర్తి కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. మరిన్ని వివరాల కోసం 9573020000 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## ఏపీ ఎన్నికల సంఘం కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనిల్ చంద్ర పునేఠా నియామకానికి ఆమోదం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోద ముద్ర వేశారు. మరికొద్ది సేపట్లోనే అనిల్ చంద్ర పునేఠాను ఎస్ఈసీగా నియమిస్తూ ప్రభుత్వం జీఓను విడుదల చేయనుంది. అనిల్ చంద్ర పునేఠా గతంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. ప్రస్తుతం ఆయన విజిలెన్స్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గవర్నర్ ఆమోదం లభించడంతో ప్రభుత్వం కాసేపట్లో అధికారిక జీఓ జారీ చేసి.. అనిల్ చంద్ర పునేఠాకు పూర్తి బాధ్యతలు అప్పగించనుంది. పంచాయతీలు, మున్సిపాలి టీలు, జిల్లా పరిషత్తుల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నియామకం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అనిల్ చంద్ర పునేఠా ఐఏఎస్ 1984 బ్యాచ్ అధికారి. రాష్ట్రంలో వివిధ కీలక శాఖల్లో పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. గతంలో కొన్ని సందర్భాల్లో ఎన్నికల సంబంధిత బాధ్యతలు కూడా నిర్వహించిన విషయం తెలిసిందే. జీఓ విడుదలైన వెంటనే అధికారికంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా బాధ్యతలు చేపట్టనున్నారు.

## రూ.20 కోట్ల విలువైన 4,100 కిలోల గంజాయి దహనం



**తిరుపతి జిల్లా, (రాజధాని వార్తలు):** రేణిగుంటలో ప్రాంతంలో మూడేళ్లలో పట్టుబడ్డ రూ.20 కోట్ల విలువైన 4,100 కేజీల గంజాయిని అధికారులు దగ్ధం చేశారు. ఎర్రంరెడ్డిపాలెం డంపింగ్ యార్డులో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, కలెక్టర్ వెంకటేశ్వర్లు సమక్షంలో ఎలక్ట్రికల్ యంత్రం ద్వారా గంజాయి తగులబెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. ఎవరైనా గంజాయి సరఫరా చేస్తే.. కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని, గంజాయి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని ఎస్పీ కోరారు. గంజాయికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు. సమాజంతో కలిసి పనిచేస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమని జిల్లా కలెక్టర్ వేంకటేశ్వరులు అన్నారు. యువత కోసం అవగాహన కార్యక్రమాల నిర్వహణపై ఎక్కువ దృష్టి పెట్టామని ఆయన వెల్లడించారు.

## ఆర్టీజీఎస్ సీసీటీవీ 360... నమ్మికైన నేస్తం

**- ప్రజల భద్రతకు భరోసా ఇస్తున్న సర్వైలెన్స్ వ్యవస్థ - రోజుల వ్యవధిలోనే ముగ్గురు బాలల ఆచూకీ కనుగొన్న సీసీ కెమెరాలు - యలమంచిలిలో ఇద్దరు, అనంతపురంలో ఒకర్ని కనిపెట్టిన కెమెరాలు - తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు**





**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన సర్వైలెన్సు కెమెరాలు ప్రజా భద్రతకూ భరోసా కల్పించే దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇంటి నుంచి తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ కనిపెట్టి, వారిని వారి కుటుంబసభ్యులకు అప్పగించడంలో ఆర్టీజీఎస్‌లోని సీసీటీవీ 360 వ్యవస్థ పోలీసులకు కీలక సహకారం అందిస్తోంది. రోజుల వ్యవధిలోనే ఇలా తప్పిపోయిన ముగ్గురు చిన్నారుల ఆచూకీ కనుగొనడంలో పోలీసులకు సీసీటీవీ 360 వ్యవస్థ సహకరించి ఆ పిల్లలను వారి కుటుంబ సభ్యుల చెంతకు మళ్లీ చేరేలా తోడ్పాటు అందించింది. అనకాపల్లి జిల్లా యలమంచిలి పట్టణంలో తప్పిపోయిన ఇద్దరు బాలురను ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 సహకారంతో పోలీసులు రియల్ టైములో పట్టుకుని ఆ పిల్లలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన సంఘటన ఇది. ఒక ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఈ ఇద్దరు బాలురు స్నేహితులు. వీరు కనిపించకుండా పోయారని 15వ తేదీ యలమంచిలి పోలీసులకు వారి తల్లింద్రుల నుంచి ఫిర్యాదు అందింది. దీనిపై స్పందించిన పోలీసులు వీరి ఆచూకీ కనుగొనడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా వీరి ఆచూకీని కనుగొని సహకారం అందించాలని పోలీసులు ఆర్టీజీఎస్‌లోని సీసీటీవీ 360 విభాగాన్ని కోరారు. తప్పిపోయిన బాలురకు సంబంధించి పోలీసులు ఇచ్చిన ఫొటోలను ఆర్టీజీఎస్ సీసీటీవీ 360లో అప్‌లోడు చేశారు. వీటిని ఏఐ ఆధారిత సీసీ కెమెరాల ద్వారా విశ్లేషిస్తూ ఈ బాలుర కదలికలను రియల్ టైములో ట్రాక్ చేసి కనుగొన్నారు. ఈ ఇద్దరు విశాఖపట్నం నగరంలో ఉన్నట్లుగా అక్కడి సీసీ కెమెరాలు గుర్తించి ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 ద్వారా పోలీసులకు రియల్ టైములో అలర్టులు పంపాయి. విశాఖనగరంలో వీరిద్దరు ఫలానా చోటున ఉన్నారనే సమాచారం అందించాయి. దీంతో పోలీసులు అప్రమత్తమై అక్కడికి చేరుకుని ఆ ఇద్దరు చిన్నారులను పట్టుకుని వారిని వారి కుటుంబ సభ్యులకు తిరిగి అప్పగించారు. అనంతపురంలో జిల్లాలోనూ ఇలాగే తప్పిపోయిన బలుడ్ని ఆర్టీజీఎస్ సీసీటీవీ360 సాంకేతిక సహకారంతో పోలీసులు సకాలంలో పట్టుకుని అతడ్ని వారి కుటుంబ సభ్యులకు తిరిగి అప్పగించగలిగారు. అనంతపురం పట్టణంలో తమ బిడ్డ తప్పిపోయాడని బాలుడి తల్లిదండ్రులు ఈ నెల 11న పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ పిల్లాడి ఆచూకీ కనుగొనడానికి ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 విభాగం సహకారం కోరారు. ఆ పిల్లాడికి సంబంధించిన ఫొటోని ఆర్టీజీఎస్ సీసీటీవీ 360లో అప్‌లోడు చేసి ఆ పిల్లాడి కదలికలను ఆన్‌లైన్‌లో ట్రాక్ చేశారు. సీసీటీవీ 360లోని పర్సన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (పీఓఐ) సాంకేతిక విశ్లేషణ ద్వారా ఆ బాలుడు హైదరాబాద్ వైపు వెళుతున్నాడని ఆర్టీజీఎస్ రియల్ టైము అలర్టులను పోలీసులకు అందజేసింది. దీంతో పోలీసులు సకాలంలో ఆ బాలుడ్ని పట్టుకుని వారి కుటుంబ సభ్యులకు అప్పగించగలిగారు.

**సత్ఫలితాలిస్తున్న సాంకేతికత**

ఆర్టీజీఎస్‌లోని సీసీటీవీ 360 విభాగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు సాంకేతిక తప్పిపోయిన వారి ఆచూకీ కనుగొనడంలో సత్ఫలితాలు సాధిస్తోంది. అలాగే రాష్ట్రంలో నేరస్థులను, చోరీకి గురైన వాహనాల ఆచూకీ కనుగొనడానికి కూడా ఇప్పుడు పోలీసులు ఈ సాంకేతిక సహకారాన్ని విరివిగా వినియోగించుకుంటున్నారు. కేసుల దర్యాప్తులో పోలీసులకు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తూ ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 విభాగం సత్ఫలితాలు సాధిస్తోంది.

# వినికిడి లోపం ఉన్న వారికి అత్యాధునిక పరికరాలతో ఉన్నత వైద్యం

## - జిల్లా, ఏరియా ఆసుపత్రుల్లో బెరా, ఇంపిడెన్స్, ప్యూర్ టోన్, ఆడియో మెట్రీ పరికరాల సిద్ధం - సౌండ్ ప్రూఫ్ రూములు కూడా..సులువుగా వైకల్య నిర్ధారణ పరీక్షలు - మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి నివేదించిన డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు

**అమరావతి, (రాజధాని వార్తలు):** వినికిడి లోపం కలిగిన వారికి అత్యంత ఉన్నత వైద్యాన్ని కూటమి ప్రభుత్వం చేరువ చేస్తోంది. బెరా (brainstem evoked response audio metry –బ్రెయిన్ స్టెమ్ ఏవోక్డ్ రెస్పాన్స్ ఆడియో మెట్రీ), ఇంపిడెన్స్ ఆడియో మెట్రీ, ప్యూర్ టోన్ ఆడియో మెట్రీ పరికరాలను అవసరమైన జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రుల్లో సమకూరుస్తోంది. వినికిడి లోపం కలిగిన వారికి ఉన్నత వైద్యాన్ని అందించాలంటే ఈ మూడు రకాల పరికరాలు ఉండాలి. అయితే కొన్ని అసుపత్రుల్లో ఒకటి ఉంటే మరొకటి లేదు. మరికొన్నిచోట్ల అసలు లేవు. దీనివల్ల వినికిడి లోపం కలిగిన వారు ఉన్నత వైద్యం కోసం బోధనాసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలోని పరిస్థితులపై అధ్యయనం చేసి, రోగుల అవసరాల మేరకు పరికరాలను ఆసుపత్రుల్లో సమకూర్చేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే సుమారు రూ.20 కోట్లతో బెరా, ఇంపిడెన్స్, ప్యూరోటోన్ ఆడియో మెట్రీ పరికరాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా ఆసుపత్రుల్లో సమకూరుస్తున్నారు అలాగే ఎంపిక చేసిన ఆస్పత్రుల్లో సౌండ్ ప్రూఫ్ రూములను సైతం సిద్ధం చేస్తున్నారు. రోగులకు ఆసుపత్రుల్లో వీటిని అందుబాటులోనికి తెచ్చేందుకు తీసుకుంటున్న చర్యలపై డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు నివేదించారు. వీటిని ఆసుపత్రుల్లో అందుబాటులోనికి తెచ్చే పనులు 80% వరకు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని మరో నెలలోగా సిద్ధంచేస్తామని వారు మంత్రికి వివరించారు. సదరం కింద జరిగే వైకల్య నిర్ధారణ పరీక్షలకు ఈ పరికరాలు బాగా ఉపయోగపడనున్నాయి. బాధితుల వినికిడి లోపాన్ని సూక్ష్మస్థాయిలో గుర్తించి సర్టిఫికెట్లు జారీ చేసేందుకు వీలవుతుంది.

**8 ఆసుపత్రుల్లో తొలిసారిగా మూడు పరికరాలు సిద్ధం!**

తెనాలి జిల్లా ఆసుపత్రి, నర్సీపట్నం (అనకాపల్లి జిల్లా), పాలకొండ (మన్యం), డోన్ (నంద్యాల), కందుకూరు (ప్రకాశం), కావలి (నెల్లూరు జిల్లా), చీపురుపల్లి (విజయనగరం), నర్సాపురం (పశ్చిమగోదావరి)లోని ఏరియా అసుపత్రుల్లో బెరా, ఇంపిడెన్స్, ప్యూర్ టోన్ ఆడియో మెట్రీ పరికరాలను అమర్చారు.

**5 జిల్లా ఆసుపత్రులు, 34 ఏరియా ఆసుపత్రుల్లో రెండు వరికరాల చొప్పున**

అనకాపల్లి, ప్రొద్దుటూరు, చిత్తూరు, ఆత్మకూరు, తణుకు జిల్లా ఆసుపత్రుల్లో బెరా, ప్యూర్ టోన్ ఆడియో మెట్రీ పరికరాలను అమర్చారు. అలాగే కుప్పం, ధర్మవరం ఏరియా ఆసుపత్రులు, జంగారెడ్డిగూడెం, అమలాపురం, చిలకలూరిపేట, శ్రీకాళహస్తి, అరకు, చింతపల్లి, రంపచోడవరం, చింతలపూడి, రామచంద్రాపురం, ఎస్ కోట, ఇతర ఏరియా ఆసుపత్రుల్లో తొలిసారిగా బెరా, ప్యూర్ టోన్ ఆడియోమెట్రీ పరికరాలను అందుబాటులోనికి తెచ్చారు.

**6 జిల్లా ఆసుపత్రులు, కొన్ని ఏరియా ఆసుపత్రులకు ఇంపిడెన్స్ ఆడియో మెట్రీ పరికరాలు**

తెనాలి, అనకాపల్లి, చిత్తూరు, ప్రొద్దుటూరు, తణుకు, ఆత్మకూరు జిల్లా ఆసుపత్రులకు ఇంపిడెన్స్ ఆడియోమెట్రీ పరికరాలను అమర్చేశారు. ఇవికాకుండా రాయచోటి, పుంగనూరు, నగరి, జమ్మలమడుగు, సాలూరు, గిద్దలూరు, కదిరి, ఇతర అసుపత్రులకు ఇంపిడెన్సీ ఆడియో మెట్రీ పరికరాలు వెళ్లాయి.

**10 ఆసుపత్రుల్లో సౌండ్ ప్రూఫ్ రూములు**

తెనాలి జిల్లా ఆసుపత్రి, పాలకొండ, గజపతినగరం, నరసాపురం, పాలకొల్లు, కందుకూరు, బనగానపల్లి, డోన్, కావలి, నర్సీపట్న ఏరియా ఆసుపత్రుల్లో కొత్తగా సౌండ్ ప్రూఫ్ రూములను సిద్ధంచేశారు. వీటి ద్వారా సదరం వైద్య శిబిరాల ద్వారా వినికిడి లోపం కలిగిన వారిని గుర్తించడం మరింత సులువు అవుతుంది. పరికరాల వల్ల ఉపయోగాలిలా.. బెరా పరికరం ద్వారా వినికిడి లోపంతో పుట్టిన శిశువులకు సమస్య ఏ స్థాయిలో ఉందో గుర్తించేందుకు వీలవుతుంది. సమస్య సూక్ష్మస్థాయిలో ఏ స్థాయిలో ఉన్నప్పటికీ బెరా పరికరం ద్వారా గుర్తిస్తారు చెవుల్లో అంతర్గతంగా కణితులు ఉన్నట్లయితే బెరా పరికరం ద్వారా తెలుసుకుంటారు. రెండు చెవులను ఒకేసారి పరీక్షించేందుకు కూడా వీలవుతుంది.



నొప్పి లేకుండా సురక్షిత విధానంలో ఈ పరీక్ష ఉంటుంది. ఆడియోమెట్రీ పరికరం ద్వారా నరాల బలహీనత కారణంగా చెవి సమస్య వచ్చిందా? చెవిలో ఇన్ఫెక్షన్ ఉందా? లేదా? అన్న దాశీతో పాటు ఇతర పరీక్షలు చేస్తారు. ఇంపిడెన్స్ ఆడియోమెట్రీ పరికరం ద్వారా చెవుల మధ్య భాగంలో ఉండే ఫ్లూయిడ్స్, ఇన్ఫెక్షన్లు, కర్ణభేరి కదలికలు, ఒత్తిడి, పనితీరులో ఉన్న సమస్యలను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తారు. బెరా మిషన్ ఖరీదు రూ. 12,28,500, ఇంపిడెన్స్ ఆడియో మెట్రీ ఖరీదు రూ.8,76,750 ప్యూర్టోన్ ఆడియో మెట్రీ పరికరం ఖరీదు రూ.7,14,090 వరకు ఉంది. సౌండ్ ప్రూఫ్ గది ఏర్పాటుకు రూ.6,42,000 ఖర్చు పెడుతున్నారు.

# తెలుగుదేశం పార్టీలో కీలక నియామకాలు

## - సంస్థాగత మార్పులకు శ్రీకారం

### - జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్, జాతీయ ఉపాధ్యక్షుడిగా సానా సతీష్ బాబు నియామకం

**అమరావతి, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులకు శ్రీకారం చుడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడం, ఆధునిక విధానాలతో ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్‌ను నియమించారు. యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తూ, పార్టీ కార్యకలాపాలను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అదేవిధంగా, కాకినాడ జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తమను జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు సానా సతీష్ బాబు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతానికి శ్రమిస్తానని పేర్కొన్నారు. అలాగే, నారా లోకేష్‌ను జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం పట్ల సానా సతీష్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




# దండిగుంట అంగన్‌వాడిలో పోషణ పక్వాడపై అవగాహన

## - వావిల్ల సెక్టార్ సూపర్‌వైజర్ కోటేశ్వరి



**విడవలూరు, (రాజధాని వార్తలు):** శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జీరో నుండి 3 సంవత్సరంలు చిన్నారుల ఆరోగ్యం కొరకు పోషణ పక్వాడ కార్యక్రమంలను నిర్వహించడం జరిగింది అని ఐసీడీఎస్ వావిల్ల సెక్టార్ సూపర్‌వైజర్ కోటేశ్వరి అన్నారు. దండి గుంట. ఒన్ అంగన్ వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు అవగాహన కల్పించడము జరిగింది. సూపర్‌వైజర్ కోటేశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సున్నా నుండి 3 సంవత్సరంల పిల్లలకు భాషాభివృద్ధి జంకు ఫుడ్ పైన అవగాహన సెల్ ఫోన్‌లు వల్ల నష్టాలు, స్వతసిద్ధమైన అంగన్ వాడీ కేంద్రాల వద్ద మెటీరియల్ తయారు చేసి ఆరోగ్యం క్రమ శిక్షణలను ఇవ్వాలని సూపర్ వైజర్ సూచించారు. ఈ మాసము 9 నుండి 23 వరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు, వాణి, జయశ్రీ, భారతి, ప్రసన్న, ఆయాలు, చిన్నారులు ఉన్నారు.

# "మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యం - పూజిత"



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వైయస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత ప్రెస్‌మీట్ ముఖ్యాంశాలు: మహిళా బిల్లుకు వైయస్‌ఆర్‌సీపీ సంపూర్ణ మద్దతు. మహిళలను సాధికారత వైపు నడిపించిన నాయకుడు వైయస్ జగన్. మహిళా రిజర్వేషన్‌పై మాట్లాడే అర్హత జగన్ తర్వాతే ఇతరులకు ఉంటుంది. మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన ఏకైక నాయకుడు జగన్. వైయస్‌ఆర్‌సీపీ నిజమైన మహిళా పక్షపాత పార్టీ అని స్పష్టం. కేబినెట్‌లో కీలక శాఖలు మహిళలకు ఇచ్చిన ప్రభుత్వం జగన్‌దే. ముస్లిం మహిళకు శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ పదవి..ఇది చారిత్రాత్మక నిర్ణయం. చీఫ్ సెక్రటరీ, ఎలక్షన్ కమిషనర్‌గా మహిళలను నియమించిన సీఎం జగన్. స్థానిక సంస్థలు, ఉద్యోగాల్లో మహిళలకు పెద్దపీట. మహిళల హక్కులు, గౌరవం కోసం పనిచేసిన నాయకుడు జగన్ అని ప్రశంస. మహిళా సాధికారత చరిత్రలో జగన్ పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ మహిళలందరూ జగన్‌కు రుణపడి ఉంటారని కాకాణి పూజిత వ్యాఖ్య.

# ఇది మహిళా బిల్లు కాదు, 2023లోనే బిల్లును ఆమోదించాం : రాహుల్

**న్యూఢిల్లీ:** ఇది మహిళా బిల్లు కాదని, 2023లోనే బిల్లును పార్లమెంటులో ఆమోదించడం జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల మ్యాప్‌ను మార్చే ప్రయత్నాలు బీజేపీ చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కంటే మనువాదం అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటిషన్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ శుక్రవారం నాడు పాల్గొంటూ, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యం కొల్లకొడుతున్నారని, అధికారంలో దళిత హిందువులకు షేర్ లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శలు గుప్పించారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలు భయపడాల్సిన పని లేదని, ప్రభుత్వం వారి హక్కులను లాక్కునేందుకు తాము అనుమతించమని అన్నారు. ఓబీసీలను దూరంగా ఉంచి, వారి హక్కులను కొల్లగొట్టేందుకే కులగణను బైపాస్ చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోందని తప్పుపట్టారు. మహిళా బిల్లు ముసుగులో ఎలక్టోరల్ మ్యాప్‌ను మార్చేందుకు బీజేపీ ప్రయ త్నిస్తోందని రాహుల్ ఆరోపించారు. సమాజంలో దళితులు, ఓబీసీలు, వారి మహిళల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారనేది అందరికీ తెలుసునని అన్నారు. తల్లులుగా, చెల్లెళ్లుగా సమాజంలో మహిళలది కీలక పాత్ర అని రాహుల్ కొనియాడారు. తన నానమ్మ ఇందిర వల్లే ధైర్యం, ఆత్మవిశ్వాసం తనలో పెరిగాయని, నిజం గురించి మాట్లాడేందుకు తాను ఎప్పుడూ భయపడనని చెప్పారు. తన సోదరి ప్రియాంక గాంధీ సహా సభలో చాలా మంది మహిళల గురించి గొప్పగా మాట్లాడారని అన్నారు. మహిళలకు దేశ ఛోదక శక్తి అని ప్రధాని చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. తమ ఇద్దరికీ ఎలాంటి 'వైఫ్ ఇష్యూస్' లేవని చమత్కరించారు.



# ఘనంగా శ్రీ నూకాంబిక అమ్మవారి ఘటాలు, సారె భారీ ఊరేగింపు









**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** ఉత్తరాంధ్ర ఇలివేల్పు అనకాపల్లి గవర పాలెంలో వెలిసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యం లో జరుగుతున్న కొత్త అమావాస్య రాష్ట్ర జాతర మహోత్సవంలో భాగంగా గురువారం సాయంత్రం అమ్మవారి నెల పండుగ జాతర సందర్భంగా పట్టణములో అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన మహిళలు భారీ ఎత్తున అమ్మవారి ఘటాలు, సారె ఊరేగింపు నిర్వహించారు. విశాఖపట్నం నుండి హరితేజ లక్ష్మి కోలాట బృందం సభ్యులు చేసిన కోలాటాలు భక్తులను ఆకట్టుకు న్నాయి. అలాగే నేలవేషాలు, నెమలి పెంచాలతో కోలాటాల ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఊరేగింపు గవరపాలెం పరమేశ్వరి సెంటర్‌లో ప్రత్యేక రథంపై అమ్మవారి ఉత్సవ విగ్రహా నికి ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. అనకా పల్లి పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు కొనసాగి అమ్మవారి ఆలయానికి చేరుకుంటుంది. అమ్మవారి ఘటాలు, సారే దారి పొడవునా ఊరేగింపును చూసి భక్తులు ఉత్సవమూర్తిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, శ్రీ గౌరీ సేవా సంఘం పాలకవర్గ సభ్యులు ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు,





యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, జీవీఎంసీ కమిషనర్ కె.చక్రవర్తి, కూటమి నాయకులు, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు చేరాలంటే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు చేరాలంటే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఫలితాలు తక్కువగా వచ్చిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల నేపథ్యంలో గురువారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయాలు (KGBV), మోడల్ స్కూల్స్, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల, సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించిన పాఠశా లలను అభినందించారు. తక్కువ ఉత్తీర్ణత నమోదైన కళాశాలల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అందుకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నమోదైన ఉత్తీ ర్ణత శాతాన్ని గత ఏడాదితో పోల్చి చూశారు. ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం త్వరలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షల దృష్ట్యా ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల్లో ఆశించిన ఫలితాలు సాధించని విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, వారికి మానసిక, మనో ధైర్యాన్ని ఇచ్చేందుకు కౌన్సెలింగ్ సెషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక సదుపా యాలను మెరుగుపరచాలని, 100% ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు అధి కారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు అప్పారావు నాయుడు, జి.వినోద్ బాబు, జిల్లా సాంఘిక, గిరిజన, వెనుక బడిన తరగతుల, సంక్షేమ శాఖ అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ 2026 : ప్రధానమంత్రి వర్చువల్ ముఖాముఖితో ముగిసిన రెండ్రోజుల జాతీయ సదస్సు



**గుంటూరు, (రాజధాని వార్తలు):** 2026 – యువతను దేశాభివృద్ధిలో భాగస్వాములను చేసే లక్ష్యంతో ఏప్రిల్ 12 మరియు 13 తేదీలలో నిర్వహించిన "మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ 2026" వర్చువల్ కాన్ఫరెన్స్ అత్యంత వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఘట్టంగా గౌరవనీయ భారత ప్రధానమంత్రి దేశవ్యాప్త యువతతో వర్చువల్ పద్ధతిలో ముఖాముఖి నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేశారు. ముఖ్య అతిథుల భాగస్వామ్యం ఈ చారిత్రాత్మక కార్యక్ర మంలో కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి ప్రముఖులు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. మన్సుఖ్ మాండవియా, గౌరవనీయ కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ మంత్రి. సత్య కుమార్ యాదవ్, గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి. ఎం.రామ్ ప్రసాద్ రెడ్డి, గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ మంత్రి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రము ఖుల సమక్షంలో స్థానిక వేదిక వద్ద ఆచార్య నాగార్జున విశ్వవి ద్యాలయ ఉన్నతాధికారులు మరియు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రొఫెసర్ కె.గంగాధర రావు, వైస్ ఛాన్సలర్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ. ప్రొఫెసర్ శివరాం ప్రసాద్, రెక్టర్, ఆచార్య నాగార్జున యూని వర్సిటీ. ప్రొఫెసర్ జి. సింహాచలం, రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ. ప్రొఫెసర్ ఆర్.వి.ఎస్.ఎస్.రవి కుమార్, ఓ.ఎస్.డి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ. సుధాకర్ రావు, రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్ అధికారి.

కార్యక్రమ విశేషాలు: ప్రారంభోత్సవం: గౌరవప్రదమైన వందే మాతరం గీతాలాపన, జ్యోతి ప్రజ్వలన మరియు స్వామి వివేకా నంద చిత్రపటానికి పుష్పాంజలితో సదస్సు ప్రారంభమైంది. మై భారత్ సెషన్: బడ్జెట్ క్వెస్ట్ మరియు VBYLD ప్రయాణాన్ని వివరిస్తూ ప్రత్యేక వీడియో ప్రదర్శనలు మరియు ప్రజెంటేషన్లు నిర్వహించారు. ప్యానెల్ చర్చలు: వివిధ రంగాలకు చెందిన నిపు ణులతో రెండు ప్యానెల్ చర్చలు నిర్వహించి, బడ్జెట్ అంశాలపై యువతకు అవగాహన కల్పించారు.

సాంకేతిక నైపుణ్యం: ప్రధానమంత్రితో ముఖాముఖి కోసం అత్యా ధునిక 1080 జూ రిజల్యూషన్ కలిగిన వీడియో కాన్ఫరెన్సింగ్ వ్యవస్థను మరియు నిరంతర ఇంటర్నెట్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. యువతకు సందేశం ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి యువకుడికి మై భారత్ టీ–షర్ట్, క్యాప్ మరియు బడ్జెట్ క్వెస్ట్ బ్రాండింగ్ కిట్‌లను పంపిణీ చేశారు. దేశ నిర్మాణంలో యువత పాత్రను గుర్తిస్తూ, వారి ఆలోచనలను ప్రభుత్వ విధానాలకు అనుసంధానం చేయడమే ఈ "మై భారత్" వేదిక యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

# జర్నలిస్టులు సహకారం మరపురానిది

## - నిరంతరం పరిధి మేరకు అండగా ఉంటా - మూడు పత్రికలు 30 సంవత్సరాలు - పుట్టినరోజు వేడుకలలో గంట్ల





**అక్కయ్యపాలెం, (రాజధాని వార్తలు):** మూడు దశాబ్దాల పాత్రికేయ రంగంలో ఎంతోమంది జర్నలిస్టులు తనకు అందిం చిన సహకారం మరుపురానిదని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. బుధవారం అక్కయ్యపాలెం జంక్షన్ సమీపంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో గంట్ల శ్రీనుబాబు పుట్టిన రోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జర్నలిస్టు మిత్రులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ 30 ఏళ్ల జర్నలిస్టు జీవితంలో వారం రోజులు మినహా మిగిలిన అన్ని రోజులు తన విధి నిర్వహణలోనే కొనసా గానన్నారు. సూర్యప్రభ ఆంధ్రజ్యోతి ఆంధ్రప్రభ గ్రూప్ సంస్థల్లో మాత్రమే తాను విధులు వేరు వేరు హోదాల్లో నిర్వహించడం జరిగిందన్నారు. తనకు జర్నలిస్టుల మిత్రులు సంపూర్ణంగా సహ కరించారని వారికి తన పరిధి మేరకు నిరంతరం అండగా ఉం టాను అన్నారు. ప్రతి ఒక్కరికి సహాయం చేయాలనే సంకల్పం తోనే తాను ఎప్పుడూ ముందుకు సాగుతానన్నారు. తనకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాలతో పాటు జిల్లా జాతీయ స్థాయి పురస్కారాలు 25 వరకు వరించాయని అవన్నీ కూడా జర్నలిస్టు మిత్రులకు అంకితం అన్నారు. ప్రతి ఒక్కరూ తనకు సోదర సమానులనీ కులమతాలకు అతీతంగా అందరికీ సహాయకారిగా ఉంటాన న్నారు. భవిష్యత్తులో కూడా యూనియన్లకు అతీతంగా తాను సేవలందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు గంట్ల శ్రీనుబాబు కుటుంబ సభ్యులకు ఆశీస్సులు అందజేశారు. అలాగే జర్నలిస్ట్ మిత్రులందరూ ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు పి నారాయణ సమన్వయకర్తగా వ్యవహరించారు. అలాగే సన్నిహితులు తోట దుర్గారావు భక్తులు చిరంజీవి కలిమిరెడ్డి అప్పారావుతో పాటు అనేకమంది జర్నలిస్టు మిత్రులు అభిమానులు సన్నిహితులు పాల్గొన్నారు.

# మీ మనస్సాక్షి చెప్పిందే వినండి...మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వండి: మోదీ



**ఇంటర్నెట్ డెస్క్:** మహిళా సాధికారత దిశగా కేంద్రం మరో కీలక ముందడుగేసింది. ఈ మేరకు పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశ మని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదిం చాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశా లను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వం ధ్యేయం




**విశాఖపట్నం /అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీలో పర్యావరణ పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక సంస్కరణలు తీసుకు వస్తున్నారని రాష్ట్ర ఏపి ఈ ఏం సి ఎల్ చైర్మెన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాలు మేరకు పర్యావరణ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచన మేరకు విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రాశ్రమిక ప్రాంతాల్లో వ్యర్థాలను సక్రమంగా నిర్వీర్యం చేస్తున్నారా లేదా అని పరిశీలించడం కోసం మూడు రోజుల పర్యటన చేశామని అన్నారు. తొలి రోజున పర వాడ ప్రాంతంలో ఉన్న విశాఖ ఫార్మా సిటీ మరియు అచ్యుతా పురంలో ఉన్న జలవ్యర్థాల శుద్ధి కర్మాగారం మరియు బ్రాండిక్స్ ఇండియా కంపెనీలను సందర్శించి అన్ని విషయాలు పరిశీలిం చడం జరిగిందని చెప్పారు. ముఖ్యంగా విశాఖ ఫార్మా సిటీలో ఉ న్న 93 కంపెనీల నుంచి వస్తున్న వ్యర్థాలను ఎలా ట్రీట్మెంట్ చేస్తున్నారు సక్రమంగా నిర్వీర్యం చేస్తున్నారా లేదా అని పరిశీ లించి చూశారు. కొన్ని జాగ్రత్తలు మరియు లోపాలను కూడా చెప్పి వెంటనే సరిదిద్దుకోవాలని యాజమాన్యానికి తెలియచేశారు. రాష్ట్రములో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని దినేష్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేసారు.

# సంపాదకీయం

## అమెరికాపై ట్రంప్ దురాగతాలు!

జాతుల, సమాజాల భవితవ్యాలను నిర్మించడంలో వ్యక్తుల పాత్రకు తక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వడం చరిత్రకారులకు పరిపాటి. బ్రిటిష్ చరిత్రకారుడు ఈ.హెచ్.కార్ తన 'చరిత్ర అంటే ఏమిటి?' అన్న పుస్తకంలో చరిత్రను 'మంచి', 'చెడు' వ్యక్తుల కథలుగా కుదించివేసే చరిత్ర రచనా పద్ధతిని తిరస్కరించారు. చరిత్ర అనేది కేవలం నిష్పాక్షిక వాస్తవాల సమాహారం కాదని, అది వర్తమానానికి, గతానికి మధ్య జరిగే ఒక 'అంతులేని సంభాషణ' అని, అది తరచుగా చరిత్రకారుడి సొంత దృక్పథం ద్వారా రూపు దిద్దుకుంటుందని కార్ వాదించారు. 'మానవులు తమ చరిత్రను తామే సృష్టించుకుంటారు, కానీ వారు దానిని తమకు నచ్చినట్లుగా సృష్టించుకోరు. వారు దానిని తాము ఎంచుకున్న పరిస్థితులలో కాకుండా ఇప్పటికే ఉన్న, గతం నుంచి ఇవ్వబడిన, సంక్రమించిన పరిస్థితులలో సృష్టించుకుంటారు' అని కార్ల్ మార్క్స్ అన్నారు. అయినప్పటికీ కొన్ని సందర్భాలలో వ్యక్తులు మంచికో, చెడుకో చరిత్ర నిర్మాణంలో కీలక, నిర్ణయాత్మక పాత్ర వహిస్తారు. మనం నివసిస్తున్న ఈ కాలపు చరిత్రను ప్రభావితం చేస్తున్న వ్యక్తులలో డోనాల్డ్ ట్రంప్ మరెవ్వరి కంటే ప్రముఖుడు. అమెరికా అధ్యక్షుడిగా ఆయన ఉత్థానాన్ని విస్తృత ఆర్థిక వ్యవస్థలో విస్తృత మార్పులు, సాంకేతికతల్లో వినూత్న పురోగతి నేపథ్యంలో అర్థం చేసుకోవాలి. ఆర్థిక వ్యవస్థల ప్రపంచీకరణ పర్యవసానాల పట్ల శ్వేతజాతి అమెరికన్ కార్మిక శ్రేణుల్లో తీవ్ర నిరాశానిరుత్సాహాలు నెలకొనడంతో పాటు నవ నవీన వార్తా మాధ్యమాలు సుసాధ్యం చేసిన విశేష ప్రచారం లేని పక్షంలో డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయ్యేవాడే కాదు. అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత కోట్లాది వ్యక్తుల అదృష్ట దురదృష్టాలను అతడు నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్నాడు. 2026లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ కాకుండా మరో వ్యక్తి ఉన్నట్టయితే ఇజ్రాయెల్ ప్రోద్బలంతో అమెరికా పశ్చిమాసియాలోని ఇరాన్ పైకి యుద్ధానికి వెళ్లి ఉండేదేకాదు. అపార ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించి ఉండేది కాదు. అలాగే పశ్చిమాసియా వెలుపలి దేశాలలో చమురు, వంటగ్యాస్, ఎరువుల ధరలు పెరిగి ఉండేవే కావు. ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధానికి దిగడం ద్వారా ప్రపంచానికి ట్రంప్ చేసిన చెరుపు కంటే, పదిహేను నెలల క్రితం రెండోసారి అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం అతడు తన సొంత దేశానికి చేసిన హానిపై ఈ కాలమ్‌లో దృష్టి పెట్టదలుచుకున్నాను. 'అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తాను' అని హామీ ఇచ్చిన ట్రంప్, అదే దేశాన్ని అనేక విధాలుగా బలహీనపరిచాడు. కనీసం ఏడు ముఖ్య మార్గాలలో అమెరికాను అతడు భ్రష్టపరిచాడు. ట్రంప్ తన దేశానికి వ్యతిరేకంగా పాల్పడిన దురాగతాలలో మొదటిది ప్రభుత్వ పరిధిలో విధాన నిర్ణయాలు తీసుకునే ప్రక్రియపై దాడి. అమెరికా అధ్యక్షుడు వెస్ట్ మినిస్టర్ తరహా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధానమంత్రి కంటే సాంకేతికంగా మహా శక్తిమంతుడే అయినప్పటికీ విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ఇతరులను తప్పనిసరిగా సంప్రదించవలసి ఉంటుంది. అయితే ట్రంప్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునేందుకు, ఏకపక్షంగా వ్యవహరించేందుకే ప్రాధాన్యమిచ్చాడు. జాతీయ చట్టసభ కాంగ్రెస్‌ను బేఖాతర్ చేయడంతో పాటు సొంత కేబినెట్‌ను సైతం విశ్వాసంలోకి తీసుకోకుండానే నిర్ణయాలు చేయడం ఆయనకు పరిపాటి అయింది. వెనెజువెలా, ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రకటించడమే అందుకు నిదర్శనం. అమెరికాపై ట్రంప్ దాడులలో రెండోది నిష్పక్షపాత కార్యనిర్వాహక శాఖ అనే భావన పట్ల బద్ధ వ్యతిరేకత చూపడం. న్యాయశాఖను తన ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఉపయోగించడమే ఇందుకు నిదర్శనం. చట్టం ప్రకారం నడుచుకున్న నిజాయితీపరులు అయిన అధికారులను సైతం వేధించేందుకు న్యాయశాఖను ట్రంప్ దుర్వినియోగపరిచాడు. తన విధానాలతో ఏకీభవించని పౌరులను బెదిరించేందుకు డెమొక్రాట్ల పాలనలో ఉన్న రాష్ట్రాలకు ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెంట్లను ట్రంప్ నిరంతరాయంగా పంపుతున్నాడు. యుక్తాయుక్త విచక్షణ, న్యాయనిష్ఠతో కాకుండా పగ తీర్చుకోవడం, ప్రతీకారానికి పాల్పడడానికే ట్రంప్ పాలన ప్రాధాన్యమిస్తోంది. కక్షలు, కార్పణ్యాలు ఆయన నిర్ణయాలను బాగా ప్రభావితం చేస్తున్నాయి. ట్రంప్ తన దాడులలో అమెరికా సైన్యాన్ని సైతం మినహాయించలేదు. ఇది అమెరికాకు వ్యతిరేకంగా ఆయన మూడో దురాగతం. చట్టం ప్రకారం అధ్యక్షుడి నుంచి సైనికాధికారులు ఆదేశాలు తీసుకోవలసి ఉంటుంది. సైనిక వృత్తిలో ఉన్నవారు ఏ ఒక్క నిర్దిష్ట రాజకీయవేత్తకే కాకుండా ఏ రాజకీయ పార్టీ పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడం పూర్తిగా నిషిద్ధం. ఈ సంప్రదాయాన్ని ట్రంప్ ఉల్లంఘించాడు. తన పుట్టినరోజు సందర్భంగా వాషింగ్టన్‌లో సైనిక కవాతును నిర్వహించాడు. ఇటీవల సైనిక దళాల ప్రధాన అధికారికి ఉద్వాసన చెప్పేందుకు తన రక్షణ మంత్రికి ట్రంప్ అనుమతినిచ్చాడు. జెండర్, జాతి వివక్షలకు తావు లేకుండా సైనిక దళాలలో ప్రమోషన్లను ప్రోత్సహించడమే బర్తరఫ్ అయిన ఆర్మీ చీఫ్ నేరమయిపోయింది! ట్రంప్ దాడులలో నాల్గవది పత్రికా స్వాతంత్ర్యంపై జరుగుతోంది. తనకు, తన పాలనా విధానాలకు అనుకూలంగా వ్యవహరించాలని పలు మీడియా సంస్థల యజమానుల (ముఖ్యంగా వాషింగ్టన్ పోస్ట్ యజమాని జెఫ్ బెజోస్)ను ట్రంప్ బెదిరించాడు. మీడియా సంస్థలను కొనుగోలు చేసేందుకు కోటీశ్వరులు అయిన తన స్నేహితులను ప్రోత్సహిస్తున్నాడు. సీబీఎస్ ఇలానే చేతులు మారింది. జగద్విఖ్యాత అమెరికా విశ్వవిద్యాలయాలపై ట్రంప్ ఐదో దాడి జరుగుతోంది. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి వ్యతిరేకంగా విద్యార్థులు, అధ్యాపకులు ఉద్యమించడం పట్ల ట్రంప్ అగ్రహోదగ్రుడు అయ్యాడు. పలు విశ్వవిద్యాలయాలకు ఫెడరల్ నిధులు నిలిపివేశాడు.

## నగర నిత్య పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుద్ధ్య విధులు నిర్వహించాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగర నిత్య పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించేలా జీవీఎంసీ ప్రజా ఆరోగ్య అధికారులు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా తూర్పు జోన్ 21వ వార్డు పరిధిలోని పాత సిబిఐ డౌన్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను తూర్పు జోన్ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్‌తో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులే కీలకమని, నిత్యశీ నగర పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులు నిర్ణీత సమయానికే విధుల్లో ఉండేలా చర్యలు చేపట్టాలని అందుకు జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శులు బాధ్యతగా పారిశుధ్య కార్మికులచే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు హాజరు తప్పనిసరిగా చూడాలని, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లపై పారిశుద్ధ్య కార్మికులకు పూర్తి అవగాహన కలిగి ఉండేలా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. నివాసితులు బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేస్తే వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వార్డులో, రోడ్డు మార్గంలోను, బహిరంగ ప్రదేశాలలో భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే వెంటనే ఆ వ్యర్థాలను వార్డ్ సచివాలయం ప్లానింగ్ కార్యదర్శులు ద్వారా తరలించే ప్రక్రియ చేపట్టాలని, భవన నిర్మాణం వ్యర్థాలు వేసే యజమానుల నుండి అపరాధ రుసుములు వసూలు చేయాలని ఆదేశించారు. నిత్యం నిర్ణీత సమయానికే క్లాప వాహనాలు విధులకు వచ్చి చెత్త సేకరణ చేస్తున్నాయని స్థానికులను ఆరా తీశారు. తదుపరి ఆ మార్గంలో వస్తున్న క్లాప్ వాహనాన్ని ఆపి క్లాప్ వాహనంపై ప్రజల అవగాహన కొరకు ఏర్పాటు చేసిన విజిల్స్ సిస్టం, మైక్ అనౌన్స్మెంట్ ఎందుకు వినియోగించలేదని డ్రైవర్‌పై, లోడర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇకపై ప్రజల అవగాహన కొరకు డోర్ టు డోర్ వ్యర్థాలు సేకరణకు వెళ్ళినప్పుడు మైకు సిస్టం తప్పనిసరిగా వినియోగించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ సహాయ వైద్యాధికారి బి.ప్రసాద్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## స్టెప్ - అప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎక్స్పోజర్ విజిట్

### - ప్రాక్టికల్ అవగాహనకు జీవీఎంసీ ప్రత్యేక కార్యక్రమం : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విజ్ఞాన అభివృద్ధి, అవగాహన కొరకు ప్రతిష్టాత్మకంగా మొట్టమొదటిసారిగా STEP-UP (Students Empowerment Programme -- Upgradation Through Functional Literacy for Municipal Schools) అనే స్టూడెంట్స్ ఎక్స్పోజర్ విజిట్ కార్యక్రమం జీవీఎంసీ ఆధ్వర్యంలో గురువారం జీవీఎంసీ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి, యు సి డి– డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.నాగార్జునరావులతో కలిసి నగరంలో పలు బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, పిఎం బాక్సీ కంటైనర్ టెర్మినల్ ప్రాంతాలకు విద్యార్థులను తీసుకువెళ్లి ఎక్స్పోజర్ విజిట్ నిర్వహించడం జరిగినదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా K.N.M గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహారాణి పేట బ్రాంచ్, జీవీఎంసీ ఈస్ట్ జోన్ కార్యాలయం, PM బాక్సీ కంటైనర్ టెర్మినల్‌లను సందర్శించేందుకు తీసుకెళ్లడం జరిగినది. 8వ తరగతి విద్యార్థినులను SBI సిరిపురం బ్రాంచ్, జీవీఎంసీ ఈస్ట్ జోన్ కార్యాలయానికి తీసుకెళ్లి, అక్కడ బ్యాంకింగ్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది, అలాగే జీవీఎంసీలో వివిధ సర్టిఫికెట్లు ఎలా జారీ చేస్తారు అనే విషయాలను సంబంధిత అధికారులు వారికి వివరించడం జరిగినదన్నారు. ఈ సందర్భంగా SBI సిరిపురం బ్రాంచ్‌లో జీవీఎంసీ కమిషనర్ విద్యార్థినులతో మాట్లాడుతూ ఈ ఎక్స్పోజర్ విజిట్లో వారు ఏమి నేర్చుకున్నారో అడిగి తెలుసుకొని, పాఠశాల విద్యార్థులు విజ్ఞానం పెంపొందించేందుకుగాను అవగాహన నిమిత్తమై బ్యాంకులలో, ప్రభుత్వ కార్యాలయాలలో, పరిశ్రమలలో పలు విషయాలను తెలుసుకునేందుకుగాను ఈ ఎక్స్పోజర్ విజిట్ విద్యార్థినీ విద్యార్థుల కొరకు నిర్వహించడమైనదని కమిషనర్ విద్యార్థులకు తెలిపారు. ఈ బృందానికి జీవీఎంసీ అదనపు కమిషనర్ పిఎమ్.సత్యవేణి నేతృత్వం వహించి విద్యార్థినులకు అవగాహన కల్పించారన్నారు. అలాగే 9వ తరగతి విద్యార్థులను SBI మహారాణిపేట బ్రాంచ్ మరియు PM బాక్సి కంటైనర్ టెర్మినల్‌ను సందర్శించేందుకు తీసుకువెళ్లి డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్నాగార్జున రావు నేతృత్వం వహించి అవగాహన కల్పించారన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యా ర్థినులు ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవడం తమకు ఎంతో విలువైన అనుభవంగా భావిస్తూ, తమ భవిష్యత్తుకు ఇది బలమైన పునాది వేస్తుందని ఆనందం వ్యక్తం చేశారన్నారు, ఇలాంటి గొప్ప అవకా శాన్ని కల్పించిన జీవీఎంసీ కమిషనర్‌కు సంబంధిత అధికారులకు సిబ్బందికి K.N.M గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. 135 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులు స్టూడెంట్స్ ఎక్స్పోజర్ విజిట్లో పాల్గొనడం జరిగినది.

## 28వ వార్డులో పార్కు అభివృద్ధికి స్థలాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** 28వ వార్డు ఫేకర్స్ లే అవుట్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో పార్కు అభివృద్ధికి అంచనాలు, ప్రణాళికలను సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన తూర్పు జోన్ 28వ వార్డు పరిధిలోని ఫేకర్స్ లే అవుట్‌కు అనుకొని ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కుగా అభివృద్ధి పరిచేయుటకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫేకర్స్ లేఅవుట్‌లో దాదాపు 800 కుటుంబాలు నివసిస్తున్నాయని, వారికి ఆహ్లాదకరమైన మంచి వాతావరణం కొరకు, పిల్లల ఆటలకు పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కుగా అభివృద్ధి పరిచి వాకింగ్ ట్రాక్‌తో పాటు వాటర్ ఫౌంటెన్, చిల్డ్రన్ ఎక్విప్మెంట్, జిమ్ పరికరాలు ఏర్పాటు చేయాలని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులతో పాటు ఫ్లోరా (ఫేకర్ లేఅవుట్ రెసిడెంట్ అసోసియేషన్) రెసిడెంట్ అసోసియేషన్ కార్యదర్శి సుధాకర్ రాజు, స్వచ్ఛభారత్ అంబాసిడర్ బాలమోహన్ దాస్, జీవీఎంసీ కమిషనర్‌కు తెలిపారు. కమిషనర్ స్పందిస్తూ ఫేకర్స్ లేఅవుట్ పక్కన ఉన్న ఖాళీ స్థలము విస్తీర్ణము, కోర్టు కేసులు మొదలైనవి ఏమైనా ఉన్నాయా అని డీసీపీ హరిదాసును అడిగి తెలుసుకొని ఆ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ ఖాళీ స్థలంలో ఎత్తు పల్లాలు అధికంగా ఉన్నందున పార్కులుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాయుతంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని, అవసరమగు అంచనాలతో పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు పీవీవి సత్యనారాయణను ఆదేశించారు. పార్కు అభివృద్ధికి ఫ్లోరా అసోసియేషన్ వారు సామాజిక సహకారంతో పార్కు అభివృద్ధికి భాగస్వామ్యం కావాలని కమిషనర్ వారికి సూచించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ గంగాధర్, ఫేకర్స్ లేఅవుట్ రెసిడెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి


### - జిల్లా సివిల్ సప్లై అధికారి దేవులా నాయక్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరను పొందాలని, దళారుల చేతుల్లో మోసపోవద్దని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎం దేవులా నాయక్ అన్నారు. సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో ఆరబోసి ఉన్న ధాన్యం, వరి కోతల తీరును గురువారం ఆయన పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్ ఆధ్వర్యంలో జి మేడపాడులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా దేవులా నాయక్ మాట్లాడుతూ ధాన్యం తేమ శాతం 17 శాతం వచ్చేటట్లుగా చూసుకోవాలని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర 75 కిలోలు బస్తాకు రూ.1777 లు పొందాలన్నారు. రైతులు ధాన్యం పూర్తిగా తయారైన తర్వాత మాత్రమే పంట కోత చేసుకోవాలని, వరి పంట కోత మిషన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వ్యర్థాలు కోత సమయంలోనే బయటకు వెళ్ళిపోయేలా రైతులు చర్యలు చేపట్టి ప్రభుత్వం మద్దతు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మురళీధర్, జి మేడపాటు సొసైటీ అధ్యక్షులు పాలకుర్తి వీరభావ నారాయణ (రవిబాబు), సొసైటీ సీఈఓ మీసం శ్వేత, విఏఏఎన్ నాయుడు, ధాన్యం సేకరణ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డైలీ ఎక్స్‌ప్రెస్‌గా "కోకనాడ" ఎక్స్‌ప్రెస్

### - సామర్లకోటలో హాల్ట్‌కు గ్రీన్ సిగ్నల్




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కోకనాడ ఎక్స్‌ప్రెస్ ఇక డైలీ ఎక్స్‌ప్రెస్‌గా మారింది. దానికి మించి సామర్లకోటలో ఈ రైలుకు హాల్ట్ ప్రకటిస్తూ రైల్వే ఉన్నతాధికారి నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఈ మేరకు సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ వివరాలు తెలుపుతూ కాకినాడ నుంచి లింగంపల్లికి మరియు లింగంపల్లి నుంచి కాకినాడకు కోకనాడ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిరోజూ రాకపోకలు జరిగే విధంగా రైల్వే బోర్డు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే దానికి సామర్లకోటలో కూడా ఆగి వెళ్ళేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. ఇక నుండి ప్రతిరోజూ కొకనాడ ఎక్స్‌ప్రెస్ రైలు సామర్లకోటలో ఆగి వెళ్తుందని, ప్రయాణికులు గమనించి ఈ రైలు సేవలను వినియోగించుకోవాలన్నారు.

**రైలు సమయాలు ఇలా :**

కోకనాడ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిరోజు కాకినాడ నుంచి బయలుదేరి రాత్రి 8.35 నిమిషాలకు సామర్లకోటకు చేరుకుని 8.37 నిమిషాలకు సామర్లకోట నుండి కదులుతుందన్నారు. అలాగే లింగంపల్లి నుండి వచ్చేటప్పుడు ఉదయం 4.55 నిమిషాలకు సామర్లకోటకు వచ్చి 4.57 నిమిషాలకు కాకినాడకు బయలుదేరుతుందన్నారు. కావున రైల్వే ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని స్టేషన్ మేనేజర్ రమేష్ తెలిపారు.

## అంధకారంలో లారీ స్టాండ్ రోడ్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణ పరిధిలోని లారీ స్టాండ్‌కి వెళ్లే రోడ్డులో కొన్ని రోజులుగా విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో ఆ మార్గమంతా అంధకారమయంగా తయారైంది. దానితో పిల్లలు, పెద్దలు, మహిళలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. వీధి దీపాలు వెలగడం లేదని గతంలో అధికారులకు ఫిర్యాదు చేసిన వారు స్పందించడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. రాత్రి సమయంలో చీకటిగా ఉండడంతో రాత్రి బయటికి రావడానికి భయమేస్తుందని మహిళలు, వృద్ధులు అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి లారీ స్టాండ్‌కి వెళ్లే మార్గంలో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


# సమంత కెరీర్ గ్రాఫ్..గ్యాప్!



ఏ మాయ చేసావే అంటూ అడుగుపెట్టిన సమంత అనతి కాలంలోనే అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. కెరీర్ ఆరంభంలో అమ్మడి ప్రయాణం ఒక ప్రభంజనంలా సాగింది. మహేష్ , పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి గోల్డెన్ లెగ్‌గా పేరు తెచ్చుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ వరుస విజయాలు సాధిస్తూ సౌత్ ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికలలో ఒకరిగా సత్తా చాటారు. ఆ సమయంలో ఆమె కెరీర్ గ్రాఫ్ నిరంతరం ఎదుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు సమంత వృత్తిపరమైన వేగాన్ని ప్రభావితం చేసాయి అన్నది కాదనలేని నిజం. వివాహం తర్వాత కూడా ఆమె రంగస్థలం, మజిలీ, ఓ బేబీ వంటి చిత్రాలతో నటనలోని వైవిధ్యాన్ని నిరూపించు కున్నారు. కానీ వైవాహిక జీవితంలో విడిపోవడం, ఆ తర్వాతి కాలంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు ఆమెను సినిమాలకు కొంతకాలం దూరం చేశాయి. మయోసైటిస్ వ్యాధి వల్ల శారీరకంగా, మానసిక సిద్ధంగా బలపడటానికి ఆమె కావాలనే సినిమాలకు సుదీర్ఘ విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత సమంత కేవలం వెండితెరకే పరిమితం కాకుండా డిజిటల్ మాధ్యమంపై దృష్టి సారించారు. ది ఫ్యామిలీ మ్యాన్ 2 సిరీస్‌తో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న అమ్మడు అటుపై తన కెరీర్ పంథాను మార్చుకున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథా బలమున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఎంచుకోవడం మొదలుపెట్టారు. యశోద, శాకుంతలం వంటి ప్రయత్నాలు ఆ కోవలోకి చెందినవే అయినా అవి ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయాయి. గత మూడేళ్ల కాలంలో సమంత కెరీర్ గ్రాఫ్‌లో స్పష్టమైన గ్యాప్ కనిపిస్తోంది. ఆమె తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ ప్రారంభించి 'మా ఇంటి బంగారం' వంటి సినిమా ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. ప్రస్తుతం సమంత ఎంపిక చేసిన ప్రాజెక్టులకే మొగ్గు చూపుతున్నారు. సమంత తన వ్యక్తిగత జీవితానికి, వృత్తికి మధ్య సమతుల్యత సాధించే క్రమంలోనే ఈ స్థాయిలో గ్యాప్ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. రాజ్ నిడిమోరుతో వివాహం తర్వాత ఆమె వ్యక్తిగత జీవితం మళ్లీ స్థిరపడినట్లు కనిపిస్తున్నా సినీ కెరీర్ విషయంలో మాత్రం ఆమె ఇంకా పాత వైభవం కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేసే స్థాయి నుండి ఇప్పుడు ఒక్క సినిమా విడుదల కోసం అభిమానులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సమంత సెకండ్ ఇన్నింగ్స్‌లో క్వాంటిటీ కంటే క్వాలిటీ కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె నిర్ణయాలు చెబుతున్నాయి. సామా ఆరంభంలో కమర్షియల్ స్టార్‌గా వెలిగిపోయారు. కానీ నేడు ఒక పరిణతి చెందిన నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ గ్యాప్ తర్వాత ఆమె చేసే సినిమాలు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడతాయా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఆమె తీసుకోబోయే నిర్ణయాలే భవిష్యత్తులో ఆమె స్థానాన్ని డిసైడ్ చేస్తాయన్నది కాదనలేని నిజం.

# కల్కిలో కర్ణుడు..రామాయణలో రావణుడు!





పురాణాల్లోని కథలని, అందులోని పాత్రలని మార్చి వెండితెరపై ఆవిష్కరిస్తున్న సంస్కృతి నానాటికి ఎక్కువవుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. విలన్‌లని హీరోలుగా, నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్లకు పాజిటివిటీని ఆపాదించి వెండితెరపై ఆవిష్కరిస్తున్నారు. ఈ విధానంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఓ క్యారెక్టర్‌ని వెండితెరపై హీరోని చేసి వీరుడు శూరుడు అంటూ కీర్తించారనే కామెంట్‌లు వినిపించిన నేపథ్యంలో మరో నెగెటివ్ క్యారెక్టర్‌ని పాజిటివ్‌గా ప్రజెంట్ చేస్తుండటంతో మరో వివాదానికి తెరలేపుతున్నారనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా నటించిన భారీ ఫిక్షనల్ సైన్‌టిఫిక్ మూవీ కల్కి 2898ఏడీ. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలోని కీలక పాత్రల్లో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, శోభన, సేతుపతి నటించారు. విజయ్ దేవరకొండ అర్జునుడిగా అతిథి పాత్రలో కనిపించగా, కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడిని నిలువరిస్తూ అశ్వద్ధామకు అండగా నిలిచే కర్ణుడిగా ప్రభాస్‌ని చూపించిన విషయం తెలిసిందే. బౌంటీ హంటర్‌గా, కర్ణుడిగా ప్రభాస్ కనిపించారు. అయితే కర్ణుడిగా కనిపించే క్రమంలో వీర శూరా అంటూ క్యారెక్టర్‌కు హైప్ ఇవ్వడం, మహాభరతంలో తనకు మించిన వీరులు లేరని చెప్పడంతో విమర్శలు వెల్లువెత్తాయి. కర్ణుడిని హీరోని చేయడం ఏంటని అంతా కామెంట్‌లు చేశారు. పాటల రచయిత అనంత్ శ్రీరామ్ అయితే దీనిపై విభేదించారు. కర్ణుడిని ఎలా హీరోగా ప్రజెంట్ చేస్తారని ఫైర్ అయ్యారు. ఇప్పటికీ తాను ఇదే కామెంట్‌లకు కట్టుబడి ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. దీంతో కర్ణుడి చుట్టూ వివాదం చెలరేగింది. ఇదిలా ఉంటే ఇప్పుడు రామాయణతో మరో వివాదానికి టీమ్ తెరలేపుతున్నట్టుగా కనిపిస్తోంది. రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, యష్ రావణుడిగా నటిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.


ఈ నేపథ్యంలో రావణ పాత్ర పోషిస్తున్న యష్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. హాలీవుడ్ మీడియా ఫాండాంగోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో యష్ రావణ క్యారెక్టర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రావణుడిని తాను కేవలం విలన్‌గా చూడటం లేదని స్పష్టం చేశారు. ఇదే ఇప్పుడు సరికొత్త చర్చకు తెరలేపుతోంది. రావణుడు ఎంతో లోతైన, క్లిష్టమైన వ్యక్తిత్వం కలిగిన వాడని, ఒక రాజుగా తన నమ్మకాలు, సిద్ధాంతాల మేరకు అతను నిర్ణయాలు తీసుకుంటాడని యష్ అభిప్రాయపడ్డారు. యుద్ధ వీరుడిగానే కాకుండా గొప్ప పండితుడిగా, సంగీత విద్వాంసుడిగా, పరమశివుడి భక్తుడిగా రావణుడికున్న ఇతర కోణాలను కూడా ఇందులో చూపిస్తున్నామన్నారు. అయితే యష్ వ్యాఖ్యలపై చాలా మంది ఫైర్ అవుతున్నారు. మీరు రాముడి కథ తీస్తున్నారా? రావణుడి గొప్పదనాన్ని చెప్పే కథ తీస్తున్నారా? అని మండిపడుతున్నారు. దీంతో రామయణ రిలీజ్‌కు ముందే వివాదంగా మారుతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి.

# ఐఐటి మద్రాస్ భారతదేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టబడుతున్న ఒమెగా బాల్ క్రీడను పరిచయం చేసింది









**చెన్నై, (రాజధాని వార్తలు):** ఓమెగాబాల్ మొత్తం ఆట అవగాహన మరియు గేమ్ సెన్స్‌ను ఎలా మెరుగుపరుస్తుందనే విషయంపై తన అనుభవాన్ని పంచుకుంటూ, మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం 2వ సంవత్సరం విద్యార్థి జాకరీ లాంగ్‌స్టీఫ్ మాట్లాడుతూ, "ఓమెగాబాల్ కేవలం ఫుట్‌బాల్ యొక్క ఒక వేరియేషన్ మాత్రమే కాదు, గేమ్ ఇంటెలిజెన్స్‌ను అభివృద్ధి చేసే శక్తివంతమైన మార్గం కూడా. ఒకేసారి మూడు జట్లు ఆడడం వల్ల, ఆటగాళ్లు నిరంతరం మైదానాన్ని పరిశీలిస్తూ, పలు ముప్పులను ముందుగానే అంచనా వేసి, ఒత్తిడి పరిస్థితుల్లో వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల ఆట సమయంలో పరిస్థితులపై అవగాహన, స్థాన నిర్వహణ మరియు అనుకూలత గణనీయంగా మెరుగుపడుతుంది. ఆట యొక్క చురుకైన స్వభావం ఆటగాళ్లను సంప్రదాయ వ్యూహాలకంటే మించి ఆలోచించేలా చేస్తుంది, తద్వారా స్థలం, సమయం మరియు జట్టు సహకారంపై వారి అవగాహన మరింత బలపడుతుంది. ఇది వ్యక్తిగత నైపుణ్యాలతోపాటు సమూహ సమన్వయాన్ని కూడా పరీక్షిస్తూ, ఆటగాళ్లను మరింత అప్రమత్తంగా మరియు వ్యూహాత్మకంగా పదునుగా మారుస్తుంది. ఇలాంటి వినూత్నమైన ఫార్మాట్‌ను అనుభవించే అవకాశాన్ని అందించినందుకు మేము ఎంతో కృతజ్ఞతలు తెలుపుతున్నాము, ఎందుకంటే ఇది మాకు కేవలం ఆటగాళ్లుగా మాత్రమే కాకుండా, ఆటపై సమగ్ర అవగాహనలో కూడా ఎదగడానికి సహాయపడింది" అని తెలిపారు. ఐఐటి మద్రాస్ విద్యార్థులకు ఇప్పటికే ఓమెగాబాల్ పరిచయం చేయబడింది, దాదాపు 100 మంది పాల్గొన్న ప్రదర్శన మ్యాచ్‌లు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఉత్సాహభరితమైన స్పందన లభించగా, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఈ క్రీడలో తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతోపాటు భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీల్లో భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించే అవకాశాలు పొందే అవకాశముందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా, ఐఐటి మద్రాస్ భారతదేశంలో కొత్తగా అభివృద్ధి చెందుతున్న క్రీడలను పరిచయం చేయడం మరియు ప్రోత్సహించడంలో ముందంజలో నిలవడం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, నవోన్నతి, సమగ్రత మరియు విద్యార్థుల సక్రియ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే సంస్కృతిని అభివృద్ధి చేయడాన్ని కూడా లక్ష్యంగా కలిగి ఉంది.

# డీ లిమిటేషన్‌తో పాటు ఎస్సీ, ఎస్టీల రాజకీయ రిజర్వేషన్లూ పునః సమీక్షించండి

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** డీ లిమిటేషన్ చట్ట సవరణతో పాటు ఎస్సీ, ఎస్టీల రాజకీయ రిజర్వేషన్లూ సమీక్షించాలని, దళితుల ప్రయోజనాలు కాపాడలేని రిజర్వేషన్లు మాకొద్దని, పూనా పేక్ట్ స్థానంలో కమ్యునల్ అవార్డు అమలును పరిశీలించాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండు చేసారు. ఈ రోజు అంబేద్కర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో వెంకటరావు మాట్లాడుతూ ఈ రోజు నుండి మూడు రోజుల పాటు జరిగే ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల పెంపుకు చట్టాన్ని సవరిస్తున్న నేపద్యంలో ఎస్సీ ఎస్టీల రాజకీయ రిజర్వేషన్ విధానంలో కూడా మార్పులకు ఇది సరైన సమయం అన్నారు. ఇప్పుడు అమలవుతున్న రిజర్వుడు నియోజకవర్గాల విధానం వల్ల దళితులకు ప్రయోజనం లేదన్నారు. ఈ ఫార్ములా మాకొద్దు అని 1932లోనే అంబేద్కర్ వాదించి నప్పటికీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఎరవాడ జైల్లో కమ్యూనల్ అవార్డుకు వ్యతిరేకంగా, ఎస్సీ ఎస్టీలకు వ్యతిరేకంగా చేసిన ఆమరణ దీక్ష కారణంగా పూనాపేక్ట్ ఒప్పందం ద్వారా ప్రస్తుత రాజకీయ రిజర్వేషన్ విధానం ఎస్సీ ఎస్టీలపై బలవంతంగా రుద్దబడిందన్నారు. ఈ రిజర్వేషన్ పద్ధతి ప్రతి పదేళ్లకోసారి సమీక్షించి పొడిగించబడిందే తప్ప దళితుల సామాజిక స్థితిగతుల్లో ఏ మాత్రం మార్పు రాలేదన్నారు. పూనాపెక్ట్ ఫార్ములా మార్చ కుండా ఎంత కాలం పొడిగించినా రిజర్వుడు నియోజకవర్గాల లక్ష్యం నెరవేరదని వెంకటరావు స్పష్టం చేశారు. మా ప్రతిదులుగా చట్టసభలకు వెళ్తున్న 132 ఎంపీలు, 4 వేలకు పైగా ఎమ్మెల్యేలు దళితుల ప్రయోజనాలు కోసం నిలబడలేని రాజకీయ దీనావస్థలో ఉన్నారన్నారు. సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం అయినా, అసైన్డ్ భూములు లాగేసుకున్నా, అట్రాసిటీ చట్టం నిర్వీర్యం అయినా, మత స్వేచ్ఛకు అడ్డంకులు వచ్చినా, మా ఆడబిడ్డలనూ చెరిచినా, మమ్మల్ని చంపుతున్నా నోరు మెదపలేని ఎంపీలు, ఎమ్మెల్యేలు మాకెందుకు అన్నారు. టికెట్టు ఇచ్చిన పార్టీకి, మామీద దాడులు చేస్తున్న వారికి, వారి సామాజిక వర్గానికి, వారి బందుగనానికి ఊడిగం చేయడం తప్ప ఏనాడైనా, ఏ ఎమ్మెల్యే అయినా మా పక్షాన నిలబడ్డారా అని ప్రశ్నించారు. దళితుల పక్షాన నిలబడలేని రిజర్వేషన్లు మాకొద్దని వెంకటరావు తెగేసి చెప్పారు. గెలుపు కోసం పూర్తిగా జనరల్ ఓటర్ల పై ఆధారపడే పూనాపెక్ట్ ఫార్ములా రిజర్వేషన్ల వల్ల మా వాళ్లు మాకోసం మాట్లాడే అవకాశమే లేదన్నారు. ఈ నేపద్యంలో ఈ ప్రత్యేక సమావేశాల్లోనే పూనాపెక్ట్ స్థానంలో అంబేద్కర్ ప్రతిపాదించిన కమ్యూనల్ అవార్డు ఫార్ములాతో ఆర్టికల్ 330కి సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఫార్ములా వల్ల మాకు కొన్ని సీట్లు తగ్గినా అంగీకారమే కాని నేటి రాజకీయ రిజర్వేషన్ పద్ధతి మాత్రం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కమ్యునల్ అవార్డు ప్రకారం ఎస్సీ ఎస్టీల ప్రత్యేక నియోజక వర్గాల ప్రతినిధిని దళితులు మాత్రమే ఎన్నుకునే ప్రక్రియ ఉంటుంది కాబట్టి మా ప్రజా ప్రతినిధులు రాజ్యాంగ లక్ష్యానికి అనుగుణంగా ప్రజల పక్షాన పనిచేసే అవకాశం మెరుగవుతుందని, నియోజవర్గం కూడా అభివృద్ధి చెందుతుందని కమ్యునల్ అవార్డు సూత్రంపై వెంకట రావు సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఈ ప్రక్రియలో ఏ వర్గానికి, ఏ పార్టీకి నష్టం ఉండదనీ అన్ని పార్టీలు దళితుల రాజకీయ రిజర్వేషన్లు పునః సమీక్షించే చర్చ, చర్య చేపట్టాలని కోరారు. అలాగే ఆర్టికల్ 80 కి కూడా సవరణ చేసి రాజ్యసభ సీట్లు పెంచి వాటికీ రిజర్వేషన్లు వర్తించేటట్టు చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. జాజి ఓంకార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గుడివాడ ప్రసాద్, బూల భాస్కర రావు, గోడి వెంకటేశ్వర రావు, గుడివాడ భాస్కర రావు, చక్కా రాంబాబు, పావాడ సన్యాసినిరావు, జి తాతబాబు గార గోపి తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలి : కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** రీసర్వే పూర్తయిన, జరుగు తున్న గ్రామాల్లో మ్యుటేషన్స్, సబ్ డివిజన్స్ పూర్తిచేసి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి రెవిన్యూ అధికారులను అదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీ సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ పై రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 2026 నెలలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన 423 గ్రామాలలో పాసు పుస్తకాల్లో తప్పులను సరిదిద్దుటకు మ్యుటేషన్‌లు, సబ్ డివిజన్, ఫారం 8 జారీ, జాయింట్ ఎల్ బి ఎం సమస్యలు పరిష్కరించి వాటన్నింటినీ సరిదిద్ది తప్పులు లేని పట్టాదారు పాస్ పుస్తకాల ముద్రణకు పంపించాలని, పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మ్యుటేషన్స్, సబ్ డివిజన్స్‌కు మే 31వ తేదీకల్లా ఫామ్స్ పూర్తి చేసి, జూన్ 15 నాటికి పరిష్కారం చేయాలని తెలిపారు. రీ సర్వేకు లక్ష్యంగా నిర్దేశించిన ఫిబ్రవరి నెలకు కేటాయించిన 12 గ్రామాలు, మార్చి నెలకు కేటాయించిన13 గ్రామాలు, ఏప్రిల్ నెలకు కేటాయించిన 10 గ్రామాలు, మే నెలకు కేటాయించిన 9 గ్రామాలలో మ్యుటేషన్స్, సబ్ డివిజన్స్ పూర్తి చేసి నెలాఖరు నాటికి పాసుపుస్తకాలు ముద్రణకు పంపించాలని, ముద్రణ పూర్తయి వచ్చేలోగా రైతులకు బ్యాంకు రుణాలు తదితర అవసరాలకు గాను వారి ఇంటి వద్దకే వెళ్లి 1 - బి అందించాలన్నారు. వీటితోపాటు జూన్ నెలకు నిర్దేశించిన 29 గ్రామాలలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఇచ్చిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

రికార్డులు సరిదిద్దే అవకాశం ప్రభుత్వం కల్పించినం దున రికార్డులు శుద్ధికరణ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఒ సిహెచ్.సత్తిబాబు, ఆర్ డి ఒలు, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

**పాచిపెంట, (రాజధాని వార్తలు):** మొక్కజొన్న పంట ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. రైతాంగానికి దళారి, ప్రైవేట్ వ్యాపారుల బారి నుండి కాపాడాలని పాచిపెంట మండలం, గురువు నాయుడుపేట, మాతుమూరు గ్రీన్ హైవే వద్ద రైతులు ఆందోళన. రైతు సంఘం నాయకులు గెంజి వసంతరావు, నల్లి సంతోష్ కుమార్, బంటు త్రినాధ, ఈదిబిల్లి గోపి గారి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .ఈ సందర్భంగా గంజి వసంతరావు నల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఇంటిళ్లపాది శ్రమ చేసి ఇంటికి వచ్చిన మొక్కజొన్న పంట ధర లేక ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన తీవ్రంగా నష్టపోతున్నాము. 2400 రూపాయలు మద్దతు ధర ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం నష్టపోతున్నామని



అన్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్క జొన్న రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రజాసంఘాల నాయకులు జన్నీ రామయ్య, కోరాడ ఈశ్వర రావు పాల్గొన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన రైతులు.

# రీ-సర్వే పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## - జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరిక




**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలో జరుగుతున్న ప్రతిష్టాత్మక రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకతతో, నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. వెరిఫికేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు జరగడానికి వీలు లేదని, ఒకవేళ ఏవైనా పొరపాట్లు జరిగితే, దానికి సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అధికారులకు వెరిఫికేషన్ ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉన్నా లేదా అవగాహన లోపం ఉన్నా, వెంటనే వాటిని నివృత్తి చేసుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. ఎటువంటి సందేహం ఉన్నా నిస్సంకోచంగా తహశీల్దార్ లేదా ఆ పై అధికారులను సంప్రదించవచ్చని జేసీ స్పష్టం చేశారు. ప్రతి అంశంపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతోందని, ఎటువంటి అస్పష్టతకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పనిలో నిర్లక్ష్యం వహించి, వెరిఫికేషన్‌లో తప్పులు చేస్తే ఊపేక్షించేది లేదని, నిబంధనల ప్రకారం కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జేసీ తేల్చి చెప్పారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో రీ-సర్వే పురోగతి, మ్యుటేషన్ల పెండింగ్ అంశాలపై జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ విడత రీసర్వే పూర్తిచేసి, తుది =ా= వచ్చిన పిదపే 4వ విడత రీసర్వే పనులు చేపట్టాలని ఆదేశించారు. అందులో ఏ గ్రామానికి డిఎల్‌ఆర్ ముందుగా ఇవ్వగలరో, అటువంటి వాటిపై దృష్టి సారించాలని అన్నారు. విఆర్ఓ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి రికార్డులకు, ఆన్‌లైన్ డేటాకు మధ్య వ్యత్యాసం లేకుండా చూడాలని సూచించారు. వచ్చే వారం నాటికి (శనివారం లోపు) నిర్ణీత లక్ష్యాలను చేరుకోవాలని, వెరిఫికేషన్ ప్రక్రియను తదుపరి స్థాయికి తీసుకెళ్లాలని తహశీల్దార్లకు, ఆర్‌ఐలకు గడువు విధించారు. ప్రతి రీ-సర్వే గ్రామానికి ఒక అంకితభావం కలిగిన విఆర్ఓ ఉండేలా చూడాలని, గ్రౌండ్ వాలిడేషన్ నుండి మ్యుటేషన్ల ఫైల్స్ బిల్డప్ వరకు ఎక్కడా ఆలస్యం జరగకూడదని ఆదేశించారు. జిటి రిజిష్టర్, ఓఆర్ఐ రికార్డులు, FPOLR రికార్డులపై మండలాల వారీగా ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో వివిఎస్ మరియు విఆర్ఓలు సమన్వయంతో పని చేస్తూ, వచ్చే శనివారం నాటికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా సర్వే మరియు భూరికార్డుల అధికారి ఎం.శ్రీనివాసరావు, డిఐఓఎస్ ఎంఎస్, ఆర్ఎస్డిటిలు, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాన్య భక్తులకు రూ. 100కే రాహు - కేతు పూజలు

## - దేవస్థానం పాలక మండలి సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ప్రముఖ రాహు కేతు నివారణ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి దేవస్థానంలో సామాన్య భక్తులకు కేవలం 100 రూపాయలకే ప్రతి బుధవారం సామూహిక రాహు కేతు పూజలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని దేవస్థానం పాలక మండలి సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 500 రూపాయల రాహు కేతు పూజ టికెట్లు రద్దు చేశామని 750, 1500, 2500 రూపాయలు రాహు కేతు పూజా టిక్కెట్ యదాతథంగా కొనసాగిస్తారని తెలిపారు. అయితే 5000 రూపాయల పూజా టికెట్‌ను పెరిగిన వెండి ధరలను దృష్టిలో ఉంచుకొని 6 వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. అలాగే 500 రూపాయల అంత్రాలయ దర్శనం టికెట్ తీసుకొన్న భక్తులకు లడ్డు, వడ ప్రసాదం దేవస్థానం ఉచితంగా అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాహు కేతు పూజ టికెట్ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే ప్రతి బుధవారం రాహు కేతు పూజలు చేసుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. అందువల్ల రాహు కేతు పూజ కోవాలనుకునే నియోజకవర్గ ప్రజలు ఆన్ లైన్లో గాని, ఆఫ్ లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ పూజలో పాల్గొనే వారికి వెండి నాగ పడగలు ఇవ్వరని, భారీ నాగ పడగల సమక్షంలో పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ సత్ఫలితాల్లిస్తే అంచలంచెలుగా జిల్లా, ఇతర రాష్ట్రాల ప్రజల కూడా సామూహిక రాహు కేతు పూజలో పాల్గొనే అవకాశం కల్పించేందుకు దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో చర్చిస్తామన్నారు. అలాగే ఈవోకు, పాలక మండలి సభ్యులకు వసతి సదుపాయం కల్పించేందుకు పాలక మండలి చర్చించామన్నారు. ఆలయ ఆస్తులు తెలియజేసే విధంగా సమావేశంలో చర్చించామని, ఆలయం అనుబంధ ఆలయాలకు భక్తులు తీసుకెళ్లే విధంగా టిక్కెట్ పై బస్సు ఏర్పాటు చేయనున్నామ్మన్నారు. అదేవిధంగా లోబావిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రముఖ పర్యాటక కేంద్రంగా మార్చడానికి పాలక మండలి ఆమోదం తెలిపిందన్నారు. కొత్తగా వాహనాల మండపం నిర్మించేందుకు, ఏపీ టూరిజం శాఖకు ఒక ఎకరా పొలంలో బావిలో కేటాయించేందుకు పాలకమండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ ఈవో డీకే వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాబుని నియమించడం హర్షణీయం : పట్టాభిరామ్

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ కమిటీ మరియు రాష్ట్ర కమిటీ ప్రకటించిన తరుణంలో నారా లోకేష్‌ని వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకటించినందుకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్ ఎంవిపి కాలనీ తన కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ టీడీపీలో కష్టపడే వారికి సముచిత స్థానం ఉంటుంది అని తెలిపారు. కొత్తగా రాష్ట్ర కమిటీలో నియామకం అయిన VMRDA చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఈతలపాక సుజాత, వానపల్లి గాయత్రి, రామ్మోహన్ నాయుడు, దాసరి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి జిల్లా టీడీపీ అధ్యక్ష ప్రధాన



కార్యదర్శులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లొడగల కృష్ణ, బైరెడ్డి పోతన్న, నెక్కంటి సత్యనారాయణ, ఉరుకుటి నారాయణ, రాజు, ఆనంద్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఈట్ స్ట్రీట్‌ను పరిశీలించిన కమిషనర్



**తిరుపతి, (రాజధాని వార్తలు):** నగర పాలక సంస్థ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఈట్ స్ట్రీట్ పనులను కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని హంగులతో ఏర్పాటు చేసిన ఈట్ స్ట్రీట్‌ను గురువారం సాయంత్రం ప్రారంభించనున్నామని తెలిపారు. లక్కీ డిప్‌లో దుకాణాలు దక్కించుకున్న వారికి తాళాలు కూడా ఇచ్చామని తెలిపారు. ఈట్ స్ట్రీట్‌లో పూల కుండీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దుకాణాలు దక్కించున్న వారు అందరూ కూడా 16వ తేదీ నుండి నిర్వహించుకోవాలని తెలిపారు. ప్రజలకు పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పిల్లల కొరకు ఆట స్థలం ఏర్పాటు చేశామని, ఐ లవ్ తిరుపతి పేరుతో సెల్ఫీ పాయింట్, వాటర్ పౌంటైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. కుటుంబ సమేతంగా వచ్చి ఆనందంగా ఆహార పదార్థలు స్వీకరించేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డి.ఈ.లు వెంకట ప్రసాద్, శిల్ప, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

# ఖచ్చితమైన సమాచారంతో జన గణనను పూర్తి చేయాలి

## - జనాభా గణన విధుల్లో పాల్గొనడం దేశ సేవే - సెల్ఫ్ ఎన్యుమరేషన్, మన మిత్ర యాప్‌ల పట్ల అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**వీరఘట్టం, (రాజధాని వార్తలు):** జన గణన 2027 ప్రక్రియలో ఖచ్చితమైన సమాచారంతో గడువుకు ముందే విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. దేశ సేవ అంటే కేవలం బోర్డర్‌లో ఉండి తుపాకీ పట్టడమే కాదని, ఇలాంటి జాతీయ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం కూడా దేశ సేవ కిందకే వస్తుందని వివరించారు. ఈ శిక్షణ ద్వారా జనాభా గణనను ఖచ్చితమైన సమాచారంతో, సులభంగా పూర్తి చేయాలని ఆయన సిబ్బందిని కోరారు. ప్రతి పనిని కష్టంగా కాకుండా స్మార్ట్ గా చేయడం నేర్చుకోవాలని, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా ప్రజలే వారి వివరాలను నమోదు చేసుకునేలా మనం వారికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఒకసారి ప్రజలకు ఇది నేర్పిస్తే, మనకు ఏ సమాచారం కావాలన్నా ఫోన్ ద్వారానే పొందవచ్చని, దీనివల్ల ప్రతిసారి వారి ఇంటికి వెళ్లాల్సిన అవసరం ఉండబోదని, సమయం ఆదా అవుతుందన్నారు. జనాభా గణనతో పాటు ప్రజలకు 'మనమిత్ర' యాప్ గురించి కూడా అవగాహన కల్పించాలని, దీని ద్వారా వారు సచివాలయానికి లేదా కలెక్టర్ ఆఫీసుకి రాకుండానే తమ పనులు మొబైల్ ద్వారా పూర్తి చేసుకోవచ్చన్నారు. సెన్సస్ కోసం ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు, వాట్సాప్‌లో మనమిత్ర నెంబర్ సేవ్ చేయించి, దాన్ని ఎలా వాడాలో నేర్పించేందుకు ఇదొక మంచి అవకాశమని, ఇది ప్రజలకు డిజిటల్ శిక్షణ ఇచ్చినట్లు అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇది మీ రెగ్యులర్ డ్యూటీతో పాటు అదనపు బాధ్యతని, దీనికి ప్రభుత్వం మీకు ప్రత్యేకంగా నగదు (×అషెవత్ఆజవ) కూడా చెల్లిస్తుందని గుర్తుచేసారు. దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమైన ప్రక్రియ జనాభా గణన అని, ఈసారి గణనను పూర్తిగా డిజిటల్ విధానంలో పారదర్శకంగా జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వీరఘట్టం మండల కేంద్రంలో జరిగిన ఎన్యుమరేటర్లు మరియు సూపర్‌వైజర్ల ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గతంలో మాదిరిగా కాగితం, కలం లేకుండా ఈసారి మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరించబడుతుందని, దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, గణాంకాలు వేగంగా విశ్లేషించబడతాయన్నారు. ఈసారి ప్రజలు స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' ( స్వీయ గణన ) విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఏ ఒక్కరూ కూడా గణనలో విస్మరించబడకూడదని ఆదేశించారు. యాప్ వినియోగం, డేటా ఎంట్రీలో తలెత్తే సమస్యలు, మ్యాపింగ్ మరియు లొకేషన్ వివరాల నమోదుపై సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. జనాభా గణన విధుల్లో పాల్గొనడం ఒక అరుదైన అవకాశమని, సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాలో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఇతర అధికారులు, గణంక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు స్టాఫ్ సెలక్షన్ ఉద్యోగాలపై అవగాహన

## - జిల్లా స్మార్ట్ పూర్, ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ ఎం.వి.రమణయ్య



**అల్లూరు, (రాజధాని వార్తలు):** నిరుద్యోగ యువతకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వారి ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగ అవకాశాలు సకాలములో సద్వి నియోగం చేసుకొనే వారి కొరకు నిరుద్యోగ యువతకు అవగా హన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది అని నెల్లూరు జిల్లా స్మార్ట్ పూర్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ ఎం.వి.రమణయ్య అన్నారు. గురువారము అల్లూరు మండలంలోని తూర్పు గోగులపల్లి గ్రామంలో రిచా మరియు నోకియా ఆధ్వర్యంలో నిరుద్యోగ యువ తకు అవగాహన కల్పిస్తూ పదవ తరగతి నుండి ఇంటర్ మరియు డిగ్రీవరకు విద్యను అభ్యశించి అర్హత పొంది 18 నుండి 35 సంవత్సరాల వయస్సు యువతకు స్టెనోగ్రాఫర్, లేబరేటరి, అటెండెంట్, అకౌంటెంట్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ మరియు జూని యర్ ఇంజనీర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. వీరికి 25 వేల రూపాయల నుండి 1,12,000 రూపా యలు వరకు వేతనం ఇవ్వబడును. ఎంపిక విధానం: కంప్యూటర్ పరిజ్ఞానంలో మరియు నైపుణ్య పరీక్షలు నిర్వహించబడును. అర్హులైన వారు 04-05-2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు రుసుము 100 రూపాయలు చెల్లించాలని అయితే మహిళలు వికలాంగులు ఎస్సీ ఎస్టీ కులాల వారికి దరఖాస్తు ఫీజు లేదని తెలియజేశారు. వివరాలకు అధికారిక వెబ్ సైట్ www.ssc.gov.in చూడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబలైజర్ మోహన్, సిఏఐ గోపీనాథ్, సిఎఫ్ ఇజ్రాయిల్ గ్రామ నిరుద్యోగ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు పక్షపాతిగా ప్రశాంతమ్మకు టీడీపిలో సముచిత స్థానంపై హర్షం

## - టీడీపి రాష్ట్ర కార్యనిర్వహక ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వి.ఎన్.శేఖర్ రెడ్డి



**కొడవలూరు, (రాజధాని వార్తలు):** నిరంతరం ప్రజలు కొరకు పనిచేసే వేమిరెడ్డి దంపతులను టీడీపి అధిష్టానం గుర్తించి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి పొలిట్ బ్యూరోగా సీఎం చంద్ర బాబు నాయుడు నియమించడం పట్ల తాను కృతజ్ఞతలు తెలుపుతు న్నట్లు రాష్ట్ర టీడీపి కార్యనిర్వహక ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వి ఎన్ శేఖర్ రెడ్డి చెప్పారు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్న రీతిలో టీడీపి హై కమాండ్ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి పార్టీలో కీలకమైన బాధ్యతలను ఇవ్వడం వల్ల పార్టీ బలోపేతం కొరకు దోహద పడగలదని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రజలే ఆమె ఊపిరి అన్న విదంగా ఉంటూ పర్యటనలు చేస్తూ నిరంతరం ప్రజలు కొరకు పరుగులు తీస్తున్న ప్రశాంతమ్మకు పొలిట్ బ్యూరోగా ఇవ్వడం పట్ల నియోజకవర్గం ప్రజలు వెల్లువెత్తిన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నడూ లేనివిధంగా కోవూరు నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ ములు రెండు కళ్లుగా పని చేస్తుందని ఇవన్నీ జరగడానికి కారకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవేనని జివిఎన్ అన్నారు. ప్రశాంతమ్మ ఎమ్మెల్యే అయిన 22 మాసాలకే ఎనలేని గుర్తింపు తెచ్చి పెట్టిందని ఆమె చేస్తున్న సేవే ఫలితమే రాష్ట్ర స్థాయిలో కోవూరును తెర పైకి తెచ్చిన వీర మహిళా మూర్తి ఎమ్మెల్యేగా ప్రశాంతమ్మను చెప్పడములో ఎలాంటి సందేహం లేదని ఆమెను కొనియాడారు. అలాంటి ఎమ్మెల్యే కు త్వరితగతిన పార్టీలో కీలకమైన పదవి లభించడములో పార్టీ మరెంతగానో బలోపేతం అవుతోందని అన్నారు. అదేవిదంగా కొడవలూరు మండలం నుండి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు. బూలోకం విజయ కుమార్, నల్లావుల శ్రీనివాసులు, మరి కొందరు నేతలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

# గుత్తికొండ ధనుంజయరావు సేవలకు టీడీపి అధిష్టానం పెద్ద పీట

## - వెల్లువెత్తిన నెల్లూరు జిల్లా పద్మసాలి సంఘ నేతలు సన్మానం

## - అధిష్టానంకు కృతజ్ఞతలు తెలిపిన పద్మశాలి సంఘం





**కోవూరు /నెల్లూరు, (రాజధాని వార్తలు):** గుత్తికొండ ధనుంజయరావు చిత్త శుద్ధితో త్రికరణతో నాటి నుండి నేటి వరకు చేసిన సేవలను టీడీపి అధిష్టానం గుర్తించి టీడీపిలో పొలిట్ బ్యూరో సభ్యులుగా నియామకం పట్ల వెల్లువెత్తిన జిల్లా పద్మశాలి సంఘం నేతలు గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. జాతీయ తెలుగుదేశం పార్టీలో అత్యున్నత నిర్ణయాల కమిటీలో సముచిత స్థానంగా పొలిట్ బ్యూరో సభ్యునిగా ఎన్నికైన గుత్తికొండ ధనుంజయరావును ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం అనుబంధం నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘం నేతలు సన్మానం చేసి పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘం గౌరవ సలహాదారులు గుత్తికొండ వెంకయ్య మాట్లాడుతూ నిబద్ధతతో కష్టపడి గత నలభై సంవత్సరములుగా తెలుగుదేశం పార్టీలో పని చేసిన పద్మశాలి కులస్తుడైన గుత్తికొండ ధనుంజయరావుకు అత్యున్నత నిర్ణయాల కమిటీ అయినా పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించినందుకు తమ వంతు పద్మశాలి జాతి తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పద్మశాలి కులస్తులకు తగిన ప్రాధాన్యత కల్పించి అన్ని కమిటీలలో పద్మశాలీలు ఎక్కువగా ఉండే విధంగా నిర్ణయాలు చేయాలని ఈ సందర్భంగా ఆయనకు విన్నవించుకుంటున్నామని వెంకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చింతల పూడి పెంచలయ్య మాట్లాడుతూ టీడీపీ అధిష్టానం సరి అయిన సమయములో పార్టీ కోసము పని చేసిన నేత ధనుంజరావు పొలిట్ బ్యూరో ఇచ్చినందున పద్మశాలికే గౌరవం లభించిందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు అదేవిదంగా కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి తాము కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుధవారపు బాలాజీ, రాష్ట్ర కార్యదర్శి సోమగోపాలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనిపర్తి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యం: కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలని కమిటీలోని అధికారులకు సూచించారు. రాంగ్ రూట్‌లో వచ్చే ప్రయాణికులపై కఠిన చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో చర్చించిన విధంగా జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఎన్‌హెచ్ అధికారులు చాలావరకు నివారణ చర్యలు చేపట్టారని అభినందించారు. ఇంకా అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. నెల్లూరు- కృష్ణపట్నం రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు, పనులు వేగంగా పూర్తి చేయాలి అన్నారు. అన్ని మార్గాల్లో కూడా విద్యుత్ లైట్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. నెల్లూరు ఆర్టీసీ బస్టాండు వద్ద లోపలికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చేటప్పుడు బస్సులు నిలపకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారిపై వాహనాలు నిలపకుండా కృష్ణపట్నం పోర్టు రోడ్డు వద్ద ప్రస్తుతానికి వాహనాలు నిలుపుకోవాలని, త్వరలోనే ప్రభుత్వ భూమిని గుర్తించి వాహనాలు నిలిపేందుకు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. నెల్లూరు నగర పరిధిలోని మద్రాసు బస్టాండు, ఆర్టీసీ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్‌హౌస్‌పేట ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డు మార్జిన్ ఆక్రమణలు లేకుండా వీధివ్యాపారులు ఎక్కువ సమయం ఉండకుండా ట్రాఫిక్ నివారణకు మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గత మూడు నెలలుగా జరిగిన ప్రమాదాల తీరుతెన్నులు, నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనం చేసి చాలా వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఎస్పీ అజిత వేజెండ్ల, పోలీసు అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గత మూడు నెలలుగా 98 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ఈ ప్రమాదాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం సహకారంతో చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఎఎస్పీలు దీక్ష, సౌజన్య, మున్సిపల్ కమిషనర్ నందన్, ఆర్టీవో మదాని, ఎన్‌హెచ్ఎ పిడి ఎంకె చౌదరి, పోలీసుశాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను సత్వరమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలని కమిటీలోని అధికారులకు సూచించారు. రాంగ్ రూట్‌లో వచ్చే ప్రయాణికులపై కఠిన చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో చర్చించిన విధంగా జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఎన్‌హెచ్ అధికారులు చాలావరకు నివారణ చర్యలు చేపట్టారని అభినందించారు. ఇంకా అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. నెల్లూరు- కృష్ణపట్నం రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు, పనులు వేగంగా పూర్తి చేయాలి అన్నారు. అన్ని మార్గాల్లో కూడా విద్యుత్ లైట్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. నెల్లూరు ఆర్టీసీ బస్టాండు వద్ద లోపలికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చేటప్పుడు బస్సులు నిలపకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారిపై వాహనాలు నిలపకుండా కృష్ణపట్నం పోర్టు రోడ్డు వద్ద ప్రస్తుతానికి వాహనాలు నిలుపుకోవాలని, త్వరలోనే ప్రభుత్వ భూమిని గుర్తించి వాహనాలు నిలిపేందుకు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. నెల్లూరు నగర పరిధిలోని మద్రాసు బస్టాండు, ఆర్టీసీ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్‌హౌస్‌పేట ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డు మార్జిన్ ఆక్రమణలు లేకుండా వీధివ్యాపారులు ఎక్కువ సమయం ఉండకుండా ట్రాఫిక్ నివారణకు మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గత మూడు నెలలుగా జరిగిన ప్రమాదాల తీరుతెన్నులు, నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనం చేసి చాలా వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఎస్పీ అజిత వేజెండ్ల, పోలీసు అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గత మూడు నెలలుగా 98 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ఈ ప్రమాదాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం సహకారంతో చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఎఎస్పీలు దీక్ష, సౌజన్య, మున్సిపల్ కమిషనర్ నందన్, ఆర్టీవో మదాని, ఎన్‌హెచ్ఎ పిడి ఎంకె చౌదరి, పోలీసుశాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంతమ్మతోనే సమస్యలకు పరిష్కారం

## - కోవూరు కొతూరులో 30 ఏళ్ల విద్యుత్ సమస్యలను పరిష్కారంపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు





**కోవూరు, (రాజధాని వార్తలు):** కోవూరు మండలం, కొత్తూరు హరిజనవాడలో గత 30 సంవత్సరాలుగా విద్యుత్ స్థంబాలు లేక ప్రజలు ఎన్నోఇక్కట్లకు గురి అవుతున్న నేపథ్యంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో సమస్యలకు పరిష్కారం అయిందని స్థానిక ప్రజలు వెల్లువెత్తిన ప్రశాంతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

30 ఏళ్ళు ఎన్నో విద్యుత్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. చీకటిలోనే జీవనం గడిపిన ఈ ప్రాంతా నికి ఇప్పుడు పూర్తిస్థాయిలో వెలుగు వచ్చింది. వెలుగులు నింపిన ఏకైక ఎమ్మెల్యే మహిళా మూర్తిగా ప్రశాంతి రెడ్డికే దక్కింది. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ, సహకారంతో దళిత వాడలో విద్యుత్ స్థంబాలను త్వరితగతిన ఏర్పాటు చేయించి చీకటిని పారా ద్రోలిన ప్రశాంతమ్మకు జేజేలు కొట్టారు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఏళ్ల తరబడి ఉన్న సమస్యను ఒకేసారి పరిష్కరించి, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చిన నాయకురాలు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అని మాటల్లో కాదు... పనుల్లో చూపించే నాయకత్వం అంటే ఒక ప్రశాంతమ్మలోనే ఉందని దళిత నేతలు కొనియాడారు. ఇది కేవలం అభివృద్ధి కాదు...ఇది హరిజనవాడకు వచ్చిన కొత్త జీవం.అని అన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కళ్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్స్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# అనితర సాధ్యుడు : చంద్రబాబు నాయుడు



రాజకీయం.. అదో అతిపెద్ద మహాసముద్రం.. ఉవ్వెత్తున ఎగసిపడే కెరటం.. రాజకీయాల్లో అధికారం, రెండూ ఒక్కటే. అందలమెక్కిం చేదీ ప్రజలే, అధఃపాతాళానికి తొక్కేసేదీ వారే. అలాంటి రాజకీ యాల్లోకి ఎంతో మంది నేతలు వస్తుంటారు.. పోతుంటారు. కానీ చరిత్రలో నిలిచిపోయేలా, చరిత్రలో తమకంటూ ఓ పేజీని లిఖించుకునే నేతలు కొందరే ఉంటారు.. అలాంటి వారిలో ఒకరు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. తెలుగు రాజ కీయాలను చంద్రబాబును వేర్వేరుగా చూడలేం. 76 ఏళ్ళ నవ యువకుడు.. 47 ఏళ్ళుగా ప్రజా సేవలో తరిస్తున్న ధన్యుడు.. తెలుగువారికి వెలుగు చూపుతున్న ప్రకాశకుడు.. తెలుగు జాతి ఆత్మ విశ్వాస ప్రతిష్టాపకుడు.. తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన దార్శనికుడు..జాతీయ రాజకీయ యవనికపై తెలుగువారి ప్రభా వాన్ని చాటిన దురంధరుడు.. పేదల సంక్షేమం సమగ్రాభివృద్ధిని కొత్తపుంతలు తొక్కించిన వికాశనాయకుడు.. రాజకీయాన్ని రాష్ట్ర హితం కోసం అన్వయించిన అపరచాణక్యుడు..విధ్వంసమైన నవ్యాంధ్ర పునర్ నిర్మాణానికి శంఖం పూరించిన సమర యోధుడు.. రాష్ట్రానికి దిక్సూచి.. తెలుగు ప్రజల భవిష్యత్తుకు మార్గదర్శి 76 వసంతంలోకి అడుగుపెడుతున్న ధీరోదాత్తుడు నారా చంద్రబాబు నాయుడు. భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో... సమసమాజ మానవత్వపు భావనలతో... వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో...కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు. ఏప్రిల్ 20 తేదీన ఆయన పుట్టినరోజు. 76వ వసంతంలోకి అడుగు పెడుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం ఒక సుదీర్ఘ గాథ. నాలుగు దశాబ్దా లకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ.. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, తనదైన ముద్ర వేశారు. ఆయన రాజకీయ చతు రత, పరిపాలనా దక్షత, ప్రజలను మెప్పించే వాక్చాతుర్యం ఆయ నను ఒక ప్రత్యేక నాయకుడిగా నిలిపాయి. ఆయన నాయక త్వంలో ఎంతోమంది రాజకీయ నాయకులు ఎదిగారు. ఆయనను ఒక గురువుగా భావించేవారు ఎందరో ఉన్నారు. క్రమశిక్షణ, దూరదృష్టి, వ్యూహ చాతుర్యంతోడు నిత్యం ప్రజలకు మంచి చేయాలనే తపనతో ఎన్ని సంక్షోభాలు ఎదురైనా నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నేతగా, హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ పటంలో నిలిపిన దార్శని కుడిగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తింపు పొందారు. 46 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబు ఎదుర్కొన్నన్ని ఒడిదొడుకులు ఎదుర్కొన్న లీడర్ మరొకరు ఉం డరంటే అతిశయోక్తి కాదేమో. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు పేరు లేకుండా తెలుగు రాజకీయాలు, తెలుగు దినపత్రికలు ఉండని రోజులను వేళ్ల మీద లెక్క పెట్టొచ్చు. అందుకే గడిచిన 46 ఏళ్ల భారత రాజకీ యాల్లో సీబీఎన్ ఓ దిగ్గజం. 1995 సెప్టెంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. తొలి టర్మ్‌లోనే ప్రజల వద్దకు పాలన, శ్రమదానం, జన్మభూమి, పచ్చదనం - పరిశుభ్రత వంటి అనేక వినూత్న కార్యక్రమాలకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. చంద్రబాబు ఆధ్వర్యంలో దేశం లోనే తొలిసారిగా రాత్రిపూట రోడ్లను శుభ్రం చేయించడం మొదలు పెట్టారు. గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారు. స్వయం సహాయక సంఘాలు పేద మహిళల జీవితాల్లో సానుకూలమైన మార్పులు తెచ్చాయి. శాసనసభ సమావేశాలను ప్రజలు తిలకించాలనే ఉద్దేశంతో పాతికేళ్ల క్రితమే ప్రత్యక్ష ప్రసారాలకు శ్రీకారం చుట్టారు. అలా, 'లైవ్'లో అందించిన మొదటి రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించింది. చంద్రబాబు అమల్లోకి తెచ్చిన 'డయల్ యువర్ సీఎం' ప్రోగ్రామ్ ఎంతో ప్రాచుర్యం పొందింది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగే ఇబ్బంది నుంచి ప్రజలకు ఉప శమనం కల్పించే క్రమంలో 46 రకాల సేవలను ఒకేచోట అం దించే ఉద్దేశంతో 2000 సంవత్సరంలో ఈ-సేవను చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. 'విజన్ 2020'తో హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దారు. ఐఎస్‌బీ, ఐఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్‌ను ఒప్పించి అమెరికా వెలుపల తొలి మైక్రోసాఫ్ట్ కార్యాలయంను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయించిన ఘనత చంద్రబాబుది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొమ్మిదేళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేశారు. హైదరాబాద్ నగరానికి ప్రపంచ వ్యాప్తంగా పేరుతెచ్చింది చంద్రబాబు అని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. రాష్ట్రం విడిపోయిన తరువాత 2014లో చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఏపీ రాజధానిగా అమరావతిని ఎంపిక చేసి.. అన్నిరంగాల్లో అభివృద్ధి పర్చేందుకు చంద్రబాబు కృషి చేశారు. అయితే, 2019లో ఓడిపోయి ప్రతిపక్ష పాత్రకు పరిమితమైన చంద్రబాబు.. మళ్లీ 2024 ఎన్నికల్లో నాల్గోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అమరావతి రాజధానిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు.. ఏపీని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేం దుకు చంద్రబాబు పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. అమరావతి రాజధానిని ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనేది ఆయన పట్టుదల. ఆ దిశగా అమరావతి అభివృద్ధికి రేయింబవ ళ్ళు శ్రమిస్తూ ప్రణాళికల రూపకల్పనలో నిమగ్నమైన నాయకుడు చంద్రబాబు. చంద్రబాబు విజన్ మీద ప్రశంసలతో పాటుగా విమర్శలు కూడా ఉంటాయి. భవిష్యత్తు గురించి మాట్లాడటం పక్కనపెట్టి.. వర్తమానంపై దృష్టి పెట్టమని ఆయన దార్శనికతపై ఎత్తిపొడుపులు కూడా ఉంటాయి. అయితే ఓ లీడర్‌గా వర్తమా నం పైనే కాకుండా పాతికేళ్ల అనంతరం ఉండే పరిస్థితులపైనా ఆలోచనలు చేయగలిగే నేత చంద్రబాబు. 1990 వెనకటి రోజుల్లో చంద్రబాబు తెచ్చిన విజన్ 2020 ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడింది. టెక్నాలజీ, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయి కంపెనీలు హైదరాబాద్‌కు తరలి వచ్చాయి. సైబరాబాద్ సృష్టి, హైటెక్ సిటీ నిర్మాణం, పాలనలో ఈ- గవర్నెన్స్, మహిళల కోసం స్వయం సహాయక సంఘాలు ఇలాంటి ఎన్నో సంస్కరణలు తెచ్చారు చంద్రబాబు..2047 స్వర్ణాంధ్ర విజన్‌తో భవిష్యత్ తరాలకు అభివృద్ధి ఫలాలను అందిం చాలన్న ముందు చూపున్న విజనరీ లీడర్ చంద్రబాబు.

**సైబర్ బాబుగా గుర్తింపు**

ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో పాల్గొనడం, బిల్ గేట్స్, బిల్ క్లింటన్‌లను కలవడం వంటి కార్యకలాపాల ద్వారా హైదరాబాద్ రాజధాని పేరు ఖ్యాతులను ప్రపంచస్థాయికి తీసుకెళ్లారు. ఆర్థిక సంస్కరణలపట్ల ఆయన అవలంబించిన విధానం కారణంగా, ప్రపంచ బ్యాంకు నేరుగా రుణం మంజూరు చేసిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవడం విశేషం. టైమ్ మ్యాగజైన్ 1999లో ఆయనను 'సౌత్ ఏషియన్ ఆఫ్ దిఇయర్'గా గుర్తించగా, ఇం డియా టుడే ఆయనను 'ఐటీ ఇండియన్ ఆఫ్ ది మిలీనియం'గా ప్రకటించింది. 2014 నుంచి 2019 మధ్య ఆయన అమరావతి నిర్మాణాన్ని శ్రీకారం చుట్టారు. ఈ కాలంలో రాష్ట్రం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో అగ్రస్థానానికి చేరింది. సాంకేతికత పట్ల ఆయన చూపిన ఆసక్తి కారణంగా 'సైబర్ బాబు'గా పేరుగాం చారు.

**విజనరీ లీడర్:**

రాజకీయ నాయకుడిగా, విజనరీ లీడర్‌గా ఆయన ప్రస్థానం, అమరావతి నిర్మాణ లక్ష్యం, హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన ఘనత గురించి ప్రజలు స్మరించుకుంటున్నారు. ఆయన భవిష్యత్ ఆకాంక్షలు రాష్ట్రాభివృద్ధికి ఊపిరి పోస్తాయని ఆశిస్తున్నారు. సంపూర్ణ రాజకీయ జీవితం అంతా ప్రజాసేవకు అంకితమైన చంద్రబాబు, దార్శనికత, వినూత్న ఆలోచనలతో రాజకీయ రం గాన్ని ప్రభావితం చేసిన అరుదైన నేత. 76 ఏళ్ల వయస్సులోనూ మునుపటిలానే చురుకుగా వ్యవహరిస్తూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. రాజకీయాల్లో ఆయన ముద్ర ఎప్పటికీ చెరగని స్థాయిలో ఉంటుంది. తెలుగు ప్రజల ప్రగతికి మార్గనిర్దేశకుడిగా, ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి శిల్పిగా, రాజకీయాల్లో నైతికతకు ప్రతీకగా నిలిచిన చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు. ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన చేస్తున్న దీక్ష ప్రతి తరానికీ ప్రేరణగా నిలు స్తుంది. రాష్ట్ర ప్రగతి పునర్జీవింప చేయడం చంద్రబాబుకే సాధ్యం. 76 వసంతాల చంద్రబాబు నాయుడు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకర మైన జీవితంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్ర భాగాన నిలవాలని ఆశిద్దాం.

**వాసంశెట్టి సుభాష్**
కార్మిక శాఖమంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan